http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 26 అక్టోబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## డిసెంబర్ నాటికి హైడ్రోజన్ ట్రైన్స్

- బ్రిటిష్ పాలనలోనే రైలు మార్గాల నిర్మాణం జరిగింది
- విస్తరణ, ఆధునికీకరణతో కొత్త పుంతలు తొక్కుతోంది
- మారుతున్న కాలానికి అనుగుణంగా భారత రైల్వే కూడా మార్పులు చేస్తోంది
- తాజాగా మరో అద్భుతమైన ప్రాజెక్టుకు భారత రైల్వే సంస్థ శ్రీకారం చుట్టింది
- ఈ ఏడాది చివరి నాటికి తొలి హైడ్రోజన్ రైలును పట్టాలెక్కించేందుకు కసరత్తు

# రేవంత్ మౌనానికి కారణం ఏమిటో



- ధరలు పెంచింతే.. ఆదాయం వచ్చేది, ఖజానా నిండేది..
- ఆరు గ్యారంటీలు అమలయ్యేది. ఇదీ సీఎం రేవంత్‌కు అధికారులు చేసిన ప్రతిపాదన.
- విద్యుత్, ఎల్‌ఆర్‌ఎస్ చార్జీలు పెంచేద్దామని సూచించగా.. రేవంత్ పెదవి విరిచినట్లు టాక్
- ప్రస్తుతానికి ఇవన్నీ పక్కనపెట్టమని చెప్పారట
- రేవంత్ నిర్ణయం వెనక కారణం ఏంటి.. అధికారుల ప్రతిపాదనలపై మౌనానికి కారణం ఏంటి..

హైదరాబాద్

ధరలు పెంచింతే.. ఆదాయం వచ్చేది, ఖజానా నిండేది.. ఆరు గ్యారంటీలు అమలయ్యేది. ఇదీ సీఎం రేవంత్‌కు అధికారులు చేసిన ప్రతిపాదన. మద్యం ధరలు.. విద్యుత్, ఎల్‌ఆర్‌ఎస్ చార్జీలు పెంచేద్దామని సూచించగా.. రేవంత్ పెదవి విరిచినట్లు టాక్. ప్రస్తుతానికి ఇవన్నీ పక్కన పెట్టమని చెప్పారట. రేవంత్ నిర్ణయం వెనక కారణం ఏంటి.. అధికారుల ప్రతిపాదనలపై మౌనానికి కారణం ఏంటి.. సచివాలయవర్గాల్లో జరుగుతున్న చర్చ ఏంటి..తెలంగాణ సర్కార్.. ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలుతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం నిధుల కొరత రేవంత్ సర్కార్‌ను తీవ్రంగా వేధిస్తోంది. ఇప్పటికే రైతు రుణమాఫీ కోసం సుమారు 18 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తెలంగాణ ప్రభుత్వం.. 2లక్షలపైన పంట రుణాలను మాఫీ చేసేందుకు కావాల్సిన 13వేల కోట్ల రూపాయల నిధుల కోసం వేట కొనసాగిస్తోంది. - మిగతా3లో



## రేవంత్ నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా..

- అందుకు మేము సిద్ధమే
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోంది
- నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదు
- ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసి పూసి మారేడుకాయ చేశారు
- ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్

మూసీ ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను - మిగతా3లో

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

- హైడ్రా కూల్చివేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా నిలపడమే లక్ష్యమని వ్యాఖ్య
- యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు వెల్లడి





## ఈ నెల చివరికి ఎల్‌ఏసీ వద్ద పెట్రోలింగ్ పునరుద్ధరణ!

- ఎల్‌ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని రెండు దేశాలు అంగీకారం కుదుర్చుకున్నాయి.
- తూర్పు లధక్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్ , డెప్సాన్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నాయి.
- చైనాను ఎదుర్కొనేందుకు డోక్లామ్ తరహాలో భారత్ వ్యూహాలను సిద్ధం

## మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణం

- ఇంతకంటే కాస్ట్‌లీ ప్రాజెక్టు.. కాస్ట్ లీ స్కామ్ ఎక్కడా లేదేమో
- మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్ ఐ బీజేపీ
- మూసీ పరివాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలన్న బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డి పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం



హైదరాబాద్

మూసీ ప్రక్షాళన అంశంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ఈ అంశంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆరోపించారు. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చింది కాంగ్రెస్సేనని మండిపడ్డారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో మంత్రులు తిరగాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొంతన లేకుండా - మిగతా3లో

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- రేపు మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన



గోదావరిఖని

దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో - మిగతా3లో



## భారతీయ ఉద్యోగులకు జర్మనీ గుడ్ న్యూస్

- భారీగా పెంచిన వీసాల జారీ సంఖ్య
- రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్
- వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని నిర్ణయం
- ఈ నిర్ణయం జర్మనీ వృద్ధికి దోహదపడుతుంది
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ




## కాలాంతకులు!

- బాంబు ఉందంటూ 169 ఫేక్ కాల్స్..
- విమానాలతో ఆటాడుకుంటున్న ఆకతాయిలు
- అంతర్జాతీయ మార్గాల్లో నడిచే విమానాలకు ఈ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి.
- ఈ ఫేక్ కాల్స్‌ను సీరియస్‌గా తీసుకున్న కేంద్ర పౌరవిమానయాన శాఖ
- నిందితులను కచ్చితంగా పట్టుకొని శిక్షిస్తామని హెచ్చరించిన ఈ బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు
- తాజాగా శంషాబాద్ నుంచి చంఢీగఢ్ వెళుతున్న విమానానికి కూడా బాంబు బెదిరింపు



## మోదీ ప్రభుత్వం శుభవార్త

- ముద్ర లోన్ ఇక రెండింతలు!
- పీఎంఎంవై కింద ఇప్పటి వరకు రూ.10 లక్షల రుణం
- రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ ప్రకటన
- బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల ద్వారా ముద్ర రుణాలు

# కాలాంతకులు!

విమానానికి బాంబు బెదిరింపు.. ఈ మధ్య తరచుగా వినిపిస్తోన్న మాట. విమానాలు, రైళ్లు, స్కూళ్లకు ఈ బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. గత రెండు వారాల నుంచి విమానాలకు వస్తున్న బెదిరింపు కాల్స్‌తో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఒకటి రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో ఏకంగా 169 ఫేక్ కాల్స్ వచ్చాయి. ఈ ఫేక్ కాల్స్‌ను కేంద్ర పౌరవిమానయాన శాఖ సీరియస్‌గా తీసుకుంది. నిందితులను కచ్చితంగా పట్టుకొని శిక్షిస్తామని హెచ్చరించింది. అయినప్పటికీ ఈ బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. అంతర్జాతీయ మార్గాల్లో నడిచే విమానాలకు ఈ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి. 80కి పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపు కాల్స్ అంతకంతకూ పెరిగిపోతుండడంతో భారతీయ విమానయాన సంస్థలకు పెద్ద తలనొప్పిగా మారింది. గురువారం ఒక్క రోజే ఏకంగా 95 విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎయిరిండియా, ఇండిగో, విస్తారా, ఆకాశ ఎయిర్‌లైన్స్, స్పైస్‌జెట్‌తో పాటు ఇతర ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలు ఈ జాబితాలో ఉన్నాయి. తాజాగా శంషాబాద్ నుంచి చండీగఢ్ వెళుతున్న విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. విమానంలోని 130 మంది ప్రయాణీకులను కిందికి దించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మరోవైపు రెండు రోజుల క్రితం దేశంలోని సీఆర్పీఎఫ్ స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు సందేశాలను పంపించారు. నైట్రైట్ ఆధారిత పేలుడు పదార్థాలను తరగతి గదుల్లో అమర్చినట్టు మెయిల్స్‌లో పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న




రెండు సీఆర్పీఎఫ్ స్కూళ్లకు సికింద్రాబాద్‌లోని మరో సీఆర్పీఎఫ్ స్కూల్‌కి ఈ బెదిరింపులు వచ్చాయి. ఇవన్నీ అర్ధరాత్రి సమయంలో వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఢిల్లీలోని ఓ స్కూల్ వద్ద బాంబు పేలడంతో భయాందోళనలు నెలకొన్నాయి. మరోవైపు తిరుపతిలోని నాలుగు హోటళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. అర్ధరాత్రి సమయంలో మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. హోటళ్లలోని ప్రతి రూమ్‌ని డాగ్, బాంబు స్క్వాడ్‌తో తనిఖీ చేశారు.

**జీవితఖైదు విధించేలా కేంద్రం చర్యలు**

బెదిరింపు కాల్స్, మెయిల్స్ పెడుతున్నవారికి కేంద్ర ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇలాంటి కాల్స్ చేసేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టసవరణ చేస్తామని హెచ్చరించింది. అంతేకాదు నో ఫ్లయర్స్ జాబితాలో చేర్చుతామని పేర్కొంది. అయినప్పటికీ ఈ బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. ఈ వరుస బెదిరింపు కాల్స్ పౌర విమానయాన రంగానికి భారీ నష్టం జరుగుతోంది. అంతేకాదు ప్రయాణీకులకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. సోషల్ మీడియాలో విమానాలకు వచ్చిన బెదిరింపులు నకిలీవని తేలినప్పటికీ వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులు ఎవరనేది అధికారులు గుర్తించలేకపోతున్నారు.

# డిసెంబర్ నాటికి హైడ్రోజన్ ట్రైన్స్

**బెంగళూరు :** భారతలో రైల్వే వ్యవస్థ ప్రపంచంలో ఐదో స్థానంలో ఉంది. అతిపెద్ద రైల్వే వ్యవస్థ శతాబ్దాల క్రితమే భారత్‌లో ఏర్పడింది. బ్రిటిష్ పాలనలోనే రైలు మార్గాల నిర్మాణం జరిగింది. విస్తరణ, ఆధునికీకరణతో కొత్త పుంతలు తొక్కుతోంది.మారుతున్న కాలానికి అనుగుణంగా భారత రైల్వే కూడా మార్పులు చేస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పటికప్పుడు రైళ్లను, ట్రాక్‌ను ఆధునికీకరిస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల సెమీ స్పీడ్ రైళ్లను ప్రారంభించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన వందే భారత్ రైళ్లను పట్టాలెక్కించింది. వీటితో దేశంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయం బాగా తగ్గింది. తాజాగా మరో అద్భుతమైన ప్రాజెక్టుకు భారత రైల్వే సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది చివరి నాటికి తొలి హైడ్రోజన్ రైలును పట్టాలెక్కించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ రైలును హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ వరకు నడిపేలా ప్రణాళిక సిద్ధం చేసింది. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ప్రోగ్రాంలో భాగంగా దశల వారీగా 35 హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ఈ క్రమంలో జర్మనీకి చెందిన టీయూవీ? ఎస్‌యూడీ సంస్థ రైతు భద్రతకు సంబంధించిన సేఫ్టీ ఆడిట్ నిర్వహించేందుకు సిద్ధమైంది.హైడ్రోజన్ రైలును పట్టాలు ఎక్కించేందుకు భారత రైల్వ భారీగా ఖర్చు చేస్తోంది. ఒక్కో యూనిట్‌కు రూ.10 కోట్లకుపైగా ఖర్చవుతుందని సమాచారం. ఒక్కో రైలుకు సుమారు రూ.80 కోట్ల వరకు ఖర్చవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. దీని గ్రాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సిద్ధం చేయడానికి రూ.70 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే సిస్టమ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్ బ్యాటరీ, రెండు ఇంధన యూనిట్లను విజయవంతంగా పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. మొదటి రైలు నమూనాను హరాయనాలోని 89 కిలోమీటర్ల జింద్?సోనిపట్ మార్గంలో పరీక్షిస్తున్నారు. ప్రస్తుతం చెన్నైలోని ఇంటిగ్రల్ కోట్ ఫ్యాక్టరీలో ఇంటిగ్రేషన్ పనులు




జరుగుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నాలుగు దేశాల్లో హైడ్రోజన్ రైళ్లు నడుస్తున్నాయి. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనాలో హైడ్రోజన్ రైళ్లు ఉండగా, భారత్ ఈ జాబితాలో ఐదో దేశంగా చేరనుంది. ఫ్రెంచ్ కంపెనీ తొలిసారిగా హైడ్రోజన్ రైలును సిద్ధం చేసింది. 2018 నుంచి ఫ్రాన్స్‌లో ఈ హైడ్రోజన్ రైలు నడుస్తోంది. భారత్‌లో మాత్రం మొట్టమొదటి రైలు ఈ ఏడాది చివరకు పట్టాలెక్కనుంది. హర్యానాలో నడిచే ఈ రైళ్లకు జింద్‌లో ఉన్న 1 ఎండబ్ల్యూ పాలిమర్ ఎలక్ట్రోలైట్ మెమ్బ్రేన్ ఎలక్ట్రోలైజర్ నుంచి హైడ్రోజన్ అందిస్తారు. అక్కడ రోజుకు దాదాపు 430 కిలోల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతుంది. 3 వేల కిలోల హైడ్రోజన్ నిల్వ సామర్థ్యం కూడా ఉంది. సాధారణ రైలులో ఉండే ఇంజన్ స్థానంలో ఈ రైలులో హైక్ష6డోజన్ ఇంధన కణాలు ఉంటాయి. నీటితో నడిచే ఈ రైళ్లు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ లేదా పార్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారరాలను విడుదల చేయవు.ఇక హైడ్రోజన్ రైలు నాలుగు కోచ్‌లు ఉంటాయి. నీలగిరి మౌంటైన్ రైల్వే, డార్జిలింగ్ హిమాలయన్ కల్కా సిమ్లా రైల్వే, కాంగ్రా వ్యాలీ, బిల్మోరా వాఘై, హర్వార్ దేవ్‌గర్ మదారియా మార్గాల్లో ఈ రైలును నడిపేందుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ రైలు వేగం గంటకు 140 కిలోమీటర్లు ఉంటుందని అంచనా. డీజిల్ ఇంజిన్‌తో పోలిస్తే హైడ్రోజన్ రైలును నడిపేందుకు ఎక్కువ ఖర్చవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిలో గ్రీన్ హైడ్రోజన్‌కు దాదాపు రూ.492 ఖర్చవుతుంది. డీజిల్ రైలుకన్నా 27 శాతం ఇంధన ఖర్చు ఎక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఢిల్లీలో డేంజర్ బెల్స్

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కాలుష్య స్థాయి మరింత ప్రాణాంతకంగా మారింది. కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలుష్య తీవ్రతతో కళ్ల మంటలు, గొంతు నొప్పి, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంతో ఢిల్లీని కాలుష్యం కమ్మేస్తోంది.ఢిల్లీలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 2 ను అమలు చేస్తోంది అక్కడి ప్రభుత్వం. కాలుష్యాన్ని నియంత్రించడానికి గ్రీన్ వార్ రూమ్ ను ఏర్పాటు చేసిన ఢిల్లీ ప్రభుత్వం.. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ ఆన్, వెహికల్ ఆఫ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరుతోంది. ఇందుకోసం వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవాలని సూచించింది ప్రభుత్వం.ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పైన సగటున 349 పాయింట్లుగా కాలుష్యం తీవ్రత నమోదు కావడం జరిగింది. ఈ తరహా పరిస్థితులు మరికొద్ది రోజులు పాటు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో



పంట వ్యర్థాల దహనంతో అక్కడి నుంచి వచ్చే పొగ, దుమ్ము, ధూళి కాలుష్యం అంతా ఢిల్లీని కమ్మేస్తోంది. ఢిల్లీలో విండ్ స్పీడ్ లేకపోవడం, పొగ మంచు కురుస్తుండటం, శీతాకాలం ప్రారంభం అవుతుండటంతో ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పొగ, దుమ్ము, ధూళి, కాలుష్యం అంతా కూడా గాలిలోనే నిలిచిపోయి కాలుష్యం తీవ్రత అనేది అధికంగా నమోదవుతున్న పరిస్థితి ఉంది.ప్రపంచంలోనే కాలుష్య ప్రభావిత నగరాల్లో ఢిల్లీ ముందు వరుసలో ఉన్న పరిస్థితి. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ ప్రజానికం తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా కళ్ల మంటలు, దగ్గు, గొంతు నిప్పి, శ్వాస కోశ సంబంధ సమస్యలు.. కాలుష్య తీవ్రత అధికంగా ఉండటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితి.ఉదయం మార్నింగ్ వాక్స్ వెళ్లలేని పరిస్థితి. విజిబులిటీ గణనీయంగా పడిపోతున్న పరిస్థితి ఉంది. దుమ్ము, ధూళి కణాలు గాలలోనే నిలిచి ఉండటంతో శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఢిల్లీలో నెలకొన్నాయి. కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో కాలుష్య తీవ్రత ప్రతీ ఏడాది శీతాకాలం సమయానికి ఢిల్లీ వాసులు కొంత ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.

## మధ్యప్రదేశ్‌లో ఘోరం..
## వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళలపై అత్యాచారం

**భోపాల్:** వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళలపై అత్యాచారం జరిగింది. కొత్తగా పెళ్లైన యువతిపై కొందరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అలాగే మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న మహిళపై లైంగిక దాడి జరిగింది. మధ్యప్రదేశ్‌లోని రెండు నగరాల్లో ఈ రెండు దారుణాలు జరిగాయి.



కొత్తగా పెళ్లైన 19 ఏళ్ల యువతి, 20 ఏళ్ల యువకుడైన భర్తతో కలిసి సోమవారం రాత్రి రేవాలోని పిక్నిప్ స్పాట్‌కు వెళ్లింది. అక్కడున్న ఫౌంటెన్ వద్ద భర్తతో ఆమె గొడవపడింది. ఇంతలో ఐదుగురు వ్యక్తులు ఆ యువతి వద్దకు వచ్చారు. భర్తను చెట్టుకు కట్టి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుమారు వంద మంది అనుమానితులను ప్రశ్నించారు. కాగా, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న 40 ఏళ్ల మహిళపై ఇండోర్‌లో అత్యాచారం జరిగింది. సోమవారం అర్ధరాత్రి వేళ ఒంటరిగా రోడ్డుపై నడిచి వెళ్తున్న ఆమెను 20 ఏళ్ల యువకుడు గమనించాడు. ఆ మహిళను తన వెంట తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడి పారిపోయాడు. బాధిత మహిళను గస్తీ పోలీసులు గమనించి హాస్పిటల్‌కు తరలించారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితుడ్ని అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఒకే రోజు రెండు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలపై అత్యాచారం జరుగడంతో మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి.

## ఈ నెల చివరికి
## ఎల్‌ఏసీ వద్ద పెట్రోలింగ్ పునరుద్ధరణ..!



భారత్-చైనా మధ్య తూర్పు లధక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వద్ద గత కొన్నేండ్ల నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనపై ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చిన విషయం తెలిసిందే. ఎల్‌ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని రెండు దేశాలు అంగీకారం కుదుర్చుకున్నాయి. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ మొదలైంది. తూర్పు లధక్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్ , డెప్సాన్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ఈ నెల చివరికంతా పునరుద్ధరించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. వాస్తవానికి గాల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచీ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఆ తర్వాత ఇరుదేశాల 50-60వేల మంది సైనికులను ఎల్‌ఏసీలో మోహరించాయి. చైనాను ఎదుర్కొనేందుకు డోక్లామ్ తరహాలో భారత్ వ్యూహాలను సిద్ధం చేసింది. చైనా సైన్యాన్ని ఉపసంహరించుకోవాల్సిందేనని భారత్ స్పష్టం చేసింది. 2020 నాటి పరిస్థితిని పునరుద్ధరించాల్సిందేనని చెప్పింది. దాదాపు నాలుగున్నరేళ్ల తర్వాత చైనా మెట్టుదిగి వచ్చింది. జూన్ 15, 2020న గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణలో కల్నల్‌తో సహా 20 మంది సైనికులు అమరులయ్యారు. చైనాకు చెందిన 40 మంది సైతం ప్రాణాలు కోల్పోయారు. అయితే, సైనికుల మరణాలను చైనా ధ్రువీకరించలేదు. 1962 యుద్ధం తర్వాత ఇరుదేశాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది.

## భారతీయ ఉద్యోగులకు జర్మనీ గుడ్ న్యూస్



భారతీయులకు జర్మనీ గుడ్ న్యూస్ చెప్పింది. నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికుల వీసాలను 20,000 నుంచి 90,000కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన 18వ ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024లో ప్రధాని మాట్లాడుతూ.. ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సదస్సులో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు చెప్పారు. ఈ ముఖ్యమైన సమయంలో జర్మన్ క్యాబినెట్ 'ఫోకస్ ఆన్ ఇండియా' పేరిట డాక్యుమెంట్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగుల వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని జర్మనీ నిర్ణయించినట్లు ఈ సందర్భంగా మోదీ ప్రకటించారు. ఈ నిర్ణయం జర్మనీ వృద్ధికి దోహదపడుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

## మోదీ ప్రభుత్వం శుభవార్త

కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) కింద ఇచ్చే రుణ పరిమితిని రెండింతలు చేసింది. ఈ స్కీం కింద ఇప్పటి వరకు రూ.10 లక్షల వరకు రుణం ఇస్తున్నారు. దీనిని రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక



శాఖ మంత్రి ప్రకటించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన 2024 జులై 23 నుంచి ఇది అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఆర్థిక మద్దతు, కొత్త వ్యాపారాల అభివృద్ధి, విస్తరణకు మద్దతు ఇవ్వడం పీఎంఎంవై ప్రధాన ఉద్దేశం. ఈ స్కీంను 2015లో మోదీ ప్రభుత్వం ప్రారంభించింది. సమీప బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల నుంచి ముద్ర లోన్లు వస్తాయి.

# మూసీ నది సర్వనాశనానికి కాంగ్రెస్ పార్టీనే కారణం

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతున్నారని, మూసీ సుందరీకరణా? లేక, పునరుజ్జీవమా? అనేదానిపై స్పష్టత లేదన్నారు. గతంలో లక్షన్నర కోట్లు ఖర్చు అన్నారు... ఇప్పుడు ఆ మాట అనలేదంటున్నారు అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరిట డ్రామా ఆడుతున్నారని ధ్వజమెత్తారు. "మొన్నటి వరకు హైడ్రా జరిగింది.. ఆ బాధితుల్లో జేసీబీ, బుల్డోజర్లు అనే భయం కనిపించాయి. ఇప్పుడు మూసీ బాధితులను చూస్తుంటే వారిలో బీజేపీ ఉందనే భరోసా కనిపిస్తోంది. కాంగ్రెస్ విధానాలపై ప్రజలకు అండగా ఉండి బరా బర్ కొట్లాడుతాం" అని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. మూసీ ప్రాంతాల్లో పేదల ఇళ్ల కూల్చివేతలకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధర్నాలో బండి సంజయ్ పాల్గొని ప్రసంగించారు. మూసీ ఒకప్పుడు మంచినీళ్లు అందించిందని.. ఇప్పుడు విషం కక్కుతోందన్నారు. "నేను పాదయాత్ర చేసినప్పుడు కళ్లారా చూశా. మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్. పరిశ్రమలకు అడ్డగోలుగా పెట్టుకోవాలని చెప్పి అనుమతి



ఇచ్చింది వారు కాదా. మొన్న రేవంత్ లండన్ పోయి ఒక నది చూశాడు.. అది చూసే లక్షన్నర కోట్లు అన్నాడు. నిన్న సియోల్‌కు నేతలను పంపాడు.. వాళ్ళు ఎంత చెప్తారో మరి. రేవంత్.. ముందు మంత్రులను మూసీ పరివాహక ప్రాంతాల్లో తిరగమను. అలా వెళ్తే ప్రజలు వాళ్ళను గంప కింద కుమ్ముతారనే భయం రేవంత్‌కు ఉంది. రేవంత్ మొన్న మూసీ సుందరీకరణ అని ఒకసారి అంటాడు.. పునరుజ్జీవనం అని ఒకసారి అంటాడు.. ఏంటో ఆయనకే క్లారిటీ లేదు. లక్షన్నర ఖర్చు అన్నాడు.. మళ్ళీ నేను అనలేదు అంటున్నాడు. మూసీ ప్రక్షాళన పేదల కోసం కాదు.. ఇదంతా కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా అల్లుడి కోసమే. బీఆర్ఎస్ నేతలకు దీనిపై మాట్లాడే హక్కు లేదు.. వారిది నోరా.. మోరా" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ అని.. ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలంటూ సెటైర్ విసిరారు. సబర్మతి ఖర్చు రూ.7 వేల కోట్లు అని, నమామి గంగ ఖర్చు రూ.40 వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా అని ప్రశ్నించారు. ఒక్క కిలోమీటర్‌కు 2 వేల కోట్లా అని నిలదీశారు. ఇంతకంటే కాస్ట్‌లీ ప్రాజెక్టు.. కాస్ట్ లీ స్కామ్ ప్రపంచంలో లేదన్నారు. దోషులు ప్రజలు కాదు.. అక్రమంగా కూల్చుతున్న ప్రభుత్వమే దోషి అని అన్నారు. "మాకు కేసులు, లాఠీలు కొత్త కాదు. ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో రేవంత్.. మేము కొట్లాడేందుకు సిద్ధం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లపై తిరగకుండా చేస్తాం. మీ అల్లుడికి పైసలు కావాలంటే కాంగ్రెస్ నేతలు దోచుకున్న వాటిలో నుంచి ఇవ్వండి.. పేదల వద్ద నుంచి లాక్కుంటామంటే ఊరుకోం" అంటూ బండి సంజయ్ హెచ్చరించారు.

# రేవంత్ మౌనానికి కారణం ఏమిటో

-మొదటిపేజీ తరువాయి

ఇక అటు గతేడాది డిసెంబర్‌లో అమలు చేయాల్సిన రైతుభరోసా.. ఇంతవరకు అమలు చేయలేదు. రైతుభరోసా కోసం కనీసం 20 వేల కోట్ల రూపాయలు కావాలని అంచనా. ఆరు గ్యారంటీల హామీల్లోని మహిళలకు నెలకు 25వందల రూపాయల పథకం అమలు చేయాల్సి ఉంది. దళితబంధు, మూసీప్రక్షాళనలాంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత ఉంది.ఓ వైపు హామీలు.. మరోవైపు అభివృద్ధి పథకాలు.. వీటన్నంటికి నిధుల కోసం.. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సీఎం రేవంత్, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రెండు నెలల పాటు కసరత్తు చేసి ఆదాయపెంపుపై.. ఆ అధికారులు ప్రభుత్వానికి సిఫారసులు చేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని అందులో సూచించారని తెలుస్తోంది. రాష్ట్రంలో మద్యం ధరలను పెంచాలని కూడా చెప్పారట.ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుండగా.. మద్యం ధరలను పెంచితే? ఆదాయం పెరుగుతుందని ప్రపోజల్ పెట్టారని తెలుస్తోంది. అటు విద్యుత్ చార్జీలను కొంతమేర పెంచే అవకాశాన్ని పరిశీలించాలని రేవంత్ సర్కార్‌కు అధికారులు సూచించారని టాక్. గృహ వినియోగదారులకు 2వందల యూనిట్ల వరకు ఎలాగూ ఉచితంగా అందిస్తున్నాం కాబట్టి.. మిగతా సెక్టార్లతో పాటు.. కమర్షియల్ విద్యుత్ చార్జీలు కొంత పెంచితే



ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అధికారులు సూచించారట.ఇక హైదరాబాద్‌లో విలువైన భూములను అమ్మేద్దామనే మరో ప్రతిపాదనను కూడా తెలంగాణ ప్రభుత్వం ముందుపెట్టారట అధికారులు. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ సర్కార్ హైదరాబాద్‌లో సుమారు 15వేల కోట్ల రూపాయల భూములను అమ్మేసిందని.. హైదరాబాద్, రంగారెడ్డిలో విలువైన ప్రభుత్వ భూములు ఇంకా ఉన్నాయని.. వాటిలో కొంతమేర అమ్మకాలు జరిపితే.. ఇప్పటికిప్పుడు సుమారు 10వేల కోట్ల రూపాయలను సమకూర్చుకోవచ్చని అధికారులు ప్రపోజల్స్ పెట్టారని తెలుస్తోంది.భూములను అమ్మకపోతే.. కనీసం ఆర్బీఐకి తాకట్టు పెట్టడం ద్వారా కూడా రుణం పొందవచ్చని ప్రతిపాదించారట. మరోవైపు ఎల్ఆర్ఎస్‌పై ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టగా.. గతంలో నిర్ణయించిన చార్జీల కంటే.. కాస్త పెంచేద్దామని అధికారులు సూచించారని సమాచారం. ఇలా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు పలురకాల ప్రతిపాదనలు చేశారని సచివాలయ వర్గాల సమాచారం.ఐతే ఆదాయ పెంపుపై అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై.. సీఎం రేవంత్ పెదవి విరిచారని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలుదీరి ఏడాది కాకముందే ఇలా హైదరాబాద్‌లో భూములు అమ్మేస్తే.. బీఆర్ఎస్ సర్కార్‌కు, తమకు తేడా ఏముంటుందని రేవంత్ భావిస్తున్నారట. భూముల రిజిస్ట్రేషన్ విలువ ఎలాగూ పెంచుతున్నాం.. మళ్లీ ఎల్ఆర్ఎస్ చార్జీలను పెంచడం సరికాదని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారని అంటున్నారు. ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ద్వారా భారీగానే ఆదాయం వస్తుండగా.. మళ్లీ మద్యం ధరలను పెంచితే జనాల నుంచి ఎలాంటి స్పందన వస్తుందోనన్న సందేహాన్ని కూడా వ్యక్తం చేశారట.విద్యుత్ చార్జీలను పెంచితే.. జనం నుంచి వ్యతిరేకత రావడంతో పాటు పారిశ్రామికవర్గాల నుంచి కూడా ఆందోళనలు వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారట. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు కాకముందే.. ఇలా ధరలు, చార్జీలు పెంచితే ప్రతిపక్షాలతో పాటు జనాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని.. ఆదాయ పెంపు ప్రతిపాదనలను కొన్నాళ్లపాటు పక్కనపెట్టాలని అధికారులకు రేవంత్ చెప్పారని సమాచారం. దీంతో ఆదాయం ఎలా పెంచాలో అర్థం కాక.. అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారట.

# కేటీఆర్ నోటీసులతో జవాబులు

**హైదరాబాద్ :** నేను ఎవరినైనా అనొచ్చు.. కానీ నన్నెవరూ అనొద్దు.. మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా ఇదేనా. అంటే ప్రత్యర్థుల నుంచి అవునన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే గతంలో కేటీఆర్ చాలా సార్లు నోరు జారారు. మొన్నటికి మొన్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు వేసుకోవాలన్నారు. మహిళా కమిషన్ ఆగ్రహానికి గురయ్యారు. విచారణకూ హాజరై వివరణ ఇచ్చుకున్నారు. అంతకు ముందు అసెంబ్లీ సమావేశాల్లో సీఎంను ఏకవచనంతోనూ పిలిచి ఆ తర్వాత మాటలు వెనక్కు తీసుకున్నారుకొత్తగా తనపై విమర్శలు చేసేవారిపై లీగల్ నోటీసులు సంధిస్తున్నారు. ప్రతి విమర్శలకు 'నోటి'ని కాకుండా నోటీసులనే నమ్ముకుంటున్నారు. అంతకు ముందు మంత్రి కొండా సురేఖ విషయంలోనూ అదే చేశారు. తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్లపైనా లీగల్ నోటీసులనే నమ్ముకున్నారు. వారంలో క్షమాపణ చెప్పకపోతే చట్టప్రకారం చర్యలు తప్పవంటూ కౌంటర్ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు.రాజకీయం అన్నాక విమర్శలు ప్రతివిమర్శలు కామన్. అంత మాత్రాన లీగల్ నోటీసులతో నోరు మూయిస్తానంటే ఎవరైనా బెదురుతారా? అందుకే బండి సంజయ్ కూడా కౌంటర్ నోటీసులు ఇస్తానంటున్నారు. ఇంతకీ కేటీఆర్ లీగల్ నోటీసులతో రాజకీయ అపరిపక్వత బయటపెట్టుకుంటున్నారా? దీనిపై రాజకీయ విశ్లేషకులు ఏమంటున్నారో చూద్దాం.బండి సంజయ్ చదువుకున్నది లేదు. ఎప్పుడైనా పరీక్షలు రాశాడా? ఆయనకు తెలిసిందేమీ లేదు. చెప్పినా అర్థం కూడా కాదు. పేపర్ లీకులే ఆయనకు తెలుసు" గ్రూప్ వన్ అభ్యర్థులకు మద్దతుగా కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన ఆందోళనకు కౌంటర్ ఇస్తూ కేటీఆర్ చేసిన కామెంట్లు ఇవి. సో మొదట వ్యక్తిగతంగా కామెంట్స్ చేసింది కేటీఆర్. ఆయన ఉన్నది ప్రతిపక్షంలో. అవతల ఉన్న నాయకుడు కేంద్రంలో అధికార పక్షంలో ఉన్నారు. పైగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి. ఊరుకుంటారా.. ఇష్యూ పర్సనల్ దాకా వెళ్లడంతో ఊగిపోయారు. అంతే పర్సనల్ గా కేటీఆర్ పై కామెంట్లు చేశారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే చీకటి జీవితం బయటపెడుతానని ఘాటు వార్నింగ్ కూడా ఇచ్చారుసో పర్సనల్ అటాకింగ్స్ తో ఇద్దరి మధ్య రాజకీయం వేడెక్కింది. మాటకు మాట, సవాల్ కు ప్రతిసవాల్ జరిగిపోయాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి డైలాగ్ లు విసురుకోవడం, విమర్శలు చేసుకోవడం ఈ రోజుల్లో కామన్ అయ్యాయి. ఎలా చూసుకున్నా ఇష్యూ అక్కడికి ఆగిపోవాలి. కానీ అక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. సీన్ కట్ చేస్తే కేటీఆర్.. కేంద్రమంత్రి బండి సంజయ్ కు లీగల్ నోటీసులు పంపారు. తన పరువుకు భంగం కలిగించేలా బండి సంజయ్ మాట్లాడారని నోటీసుల్లో కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, రేవంత్ తో కలిసిపోయానన్న వ్యాఖ్యలను నిరూపించాలన్నారు. వారం రోజుల్లోగా తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని.. లేదంటే న్యాయపరమైన చర్యలు తప్పవని బండి సంజయ్‌ను కేటీఆర్ హెచ్చరించారు.అంతకు ముందు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేసిన కామెంట్స్ పై పరువు నష్టం దావా కూడా వేశారు కేటీఆర్. వంద కోట్ల రూపాయలకు పరువు నష్టం దావా వేశారు. తనను ఎవరైనా విమర్శిస్తే ఇక ఊరుకునేది లేదని?, కోర్టుకు ఈడుస్తానని, చట్టం ముందు నిలబెడుతానంటూ వరుసగా లీగల్ నోటీసులు పంపే పని పెట్టుకున్నారు కేటీఆర్. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి లీగల్ నోటీసులు ఇస్తే ప్రతిగా మరిన్ని నోటీసులు ఇచ్చేందుకు ప్రత్యర్థులు రెడీగా ఉంటారు. ఎవరైనా బెదురుతారా? కామెంట్లు చేసేటప్పుడే ఇవన్నీ చూసుకోవాలని గుర్తు చేస్తున్నారు.ఇదంతా రాజకీయ అపరిపక్వతే అన్న పాయింట్ తెరపైకి వస్తోంది. పాలిటిక్స్ లోకి వచ్చి ఇన్నేళ్లయినా.. రాజకీయాలు వంటబట్టలేదా అన్న టాక్ నడుస్తోంది. పొలిటికల్ విమర్శలన్నిటికీ లీగల్ నోటీసులు ఇచ్చుకుంటూ వెళ్తే ఇక అదే పనిలో కేటీఆర్ ఉండాల్సిందే అన్న చర్చ కూడా నడుస్తోంది. ఎందుకంటే నువ్వొకటంటే.. నే రెండంటా అన్నట్లుంది ఇప్పటి రాజకీయం. పైగా రాజకీయాల్లో భాష కూడా రోజురోజుకూ దిగజారిపోతోంది. అన్ పార్లమెంటరీ పదాలు పెద్ద ఎత్తున వాడుతున్నారు. ఇలాంటి సమయంలో లీగల్ నోటీసులు పని చేస్తాయా.. అన్నది హాట్ డిబేట్ గా మారింది.లీగల్ నోటీసులతో నోరు మూయించే ప్రయత్నాలు చేస్తే ప్రత్యర్థులు సైలెంట్ గా ఉంటారని కేటీఆర్ ఆలోచన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ ఈ కథ చాలా దూరం వెళుంది. రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలా లీగల్ నోటీసులు ఇస్తున్నారా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇప్పుడు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. నెక్స్ట్ ఏం జరుగుతుంది? సింపుల్ గా కౌంటర్ నోటీసులు పంపే అవకాశం ప్రత్యర్థి నేతకూ ఉంటుంది కదా. ఇప్పుడు బండి సంజయ్ కూడా చేస్తున్నది అదే. తనను మొదట వ్యక్తిగతంగా అంటేనే తాను పర్సనల్ కౌంటర్ ఇచ్చానని కేటీఆర్ కు గుర్తు చేస్తున్నారు. నోటీసుకు నోటీసుతోనే బదులిస్తానంటున్నారు. లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరంటున్నారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందన్నారు. కేటీఆర్ సుద్దపూస కాదని, ఆయన బాగోతం అంతా ప్రజలకు తెలుసన్నారు కేంద్రమంత్రి. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారం లో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో అందరికీ తెలుసు అని, ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చానని ఇక లీగల్ నోటీసులకు నోటీసులతోనే జవాబిస్తానని కాచుకోవాలంటూ సవాల్ చేశారు. ఈ లీగల్ నోటీస్ వార్ కాస్తా ఇప్పుడు మరో లెవెల్ కు వెళ్లింది.ఎవరి పరువుకు ఎలా భంగం కలిగింది.. ఏ ఆరోపణలు చేశారు.. వాటికి ఆధారాలు ఉన్నాయా.. ఇలాంటి వాటి చుట్టూ ఇప్పుడు రాజకీయం తిరగడం ఖాయమే. మ్యాటర్ కాస్తా లీగల్ గా మారడంతో ఒకరిపై మరొకరి విమర్శలను డీకోడ్ చేసే సీన్ వస్తుంది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ లో లీగల్ నోటీసులు పంపడం ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ రాజకీయంగా ఎలాంటి వ్యూహంతో వెళ్తున్నారన్నది హాట్ టాపిక్ గా మారుతోంది. జనరల్ గా చేసుకున్న విమర్శలకు నోటీసులు ఇవ్వడం అంటే రాజకీయ అపరిపక్వతేనా అన్న చర్చ కూడా జరుగుతోంది. నిజానికి ఇలాంటి నోటీసులు ఇస్తే.. ఎవరి లీగల్ పాయింట్లు వారికి ఉంటాయి. అవన్నీ బయటకు తీస్తారు. చట్టపరంగానే ఎవరి కౌంటర్ వారు ఇచ్చుకుంటారు. సో తెలంగాణలో ఎన్నికలకు ఇంకా చాలా టైం ఉంది. ఇలాగే లీగల్ నోటీసులు అంటే అప్పటిదాకా ఇంకెన్ని ఇవ్వాల్సి ఉంటుందోనన్న చర్చ జరుగుతోంది.బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలపై కేటీఆర్ చేసిన కామెంట్స్ ఎవరూ మరిచిపోలేరు. దానిపై ఆయన స్పందిస్తూ.. యథాలాపంగా వచ్చినవి తప్ప కావాలని అనలేదు అని విమర్శలు వచ్చాక జవాబు ఇచ్చుకున్నారు. మహిళల గురించి ఇలా యథాలాపంగా బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు బస్సుల్లో చేసుకోండని ఎవరైనా అంటారా? కానీ కేటీఆర్ మాత్రం అన్నారు. నోరు జారితే వెనక్కు తీసుకోలేం. ఇది కావాలని అన్నారా.. లేదంటే అనుకోకుండా వచ్చిందా అన్నది వేరే విషయం. నిజానికి లోపల ఏముంటుందో అదే నోటి నుంచి బయటికొస్తుందంటారు. ఇప్పుడు కేటీఆర్ విషయంలోనూ అదే జరిగిందా అన్న చర్చ జరుగుతోంది.కేటీఆర్ కు ఇంట్లో నేర్పిన సంస్కారం ఇదేనా అని అప్పట్లో మంత్రులు విమర్శించారు. అటు కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ మహిళా కమిషన్ అప్పట్లో సుమోటోగా తీసుకుంది. మహిళల పట్ల కేటీఆర్ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా.. కించపరిచేలా ఉన్నాయని కమిషన్ పేర్కొంది. విచారణకు హాజరుకావాలన్నది. మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో కమిషన్ ముందు విచారణకు కూడా హాజరై వివరణ కూడా ఇచ్చుకున్నారు.గతంలో అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఏకవచనంతో మాట్లాడారు. దీనిపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన మాటలను వెనక్కు తీసుకుంటున్నట్లు చెప్పారు. నోరు జారనేల తిరిగి వెనక్కు తీసుకోవడమేల అన్న పాయింట్లు అప్పుడూ వినిపించాయి. ఇప్పుడు కూడా బండి సంజయ్ పై కేటీఆర్ చేసిన కామెంట్లు చాలా దుమారంగా మారాయి. బండి పరీక్షలు రాయలేదని, చెప్పినా అర్థం కాదని, పేపర్ లీకులు చేయడం తెలుసు అని ఇలాంటివి పర్సనల్ గా వెళ్లాయి.నేతల నోటి దురుసుతోనే ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయం కేటీఆర్ కు తెలియంది కాదు. అయినా అదే వైఖరి కంటిన్యూ చేస్తున్నారన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది.

## రేవంత్ నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా..

-మొదటిపేజీ తరువాయి

స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మూసీ ప్రాంతాల్లో పేదల ఇళ్ల కూల్చివేతలకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద బీజేపీ మహాధర్నాను చేపట్టింది. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం" అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసి పూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు.

### రేవంత్‌కు కలపడ్డట్టుంది...

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. "మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేకపోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు" అంటూ వ్యాఖ్యలు చేశారు.

### ఆవేదన చెందకండి.. మేమున్నాం

మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు. వారికోసం అవసరమైతే చంచల్ గూడ జైలుకు అయినా, చర్లపల్లి జైలుకు అయినా వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. "రేవంత్ పోలీసులతో వస్తాడా? ఎలా వస్తాడో కానీ బస్తీల్లోకి రావాలి. ఆయన్ను ప్రజలు ఏమనకుండా మేము రక్షణగా ఉంటాం.. సెక్యూరిటీ విషయంలో ఆయనకు చింత అక్కర్లేదు. డ్రైనేజీ సిస్టం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యం. రేవంత్‌కు పేదలకు కనీస సౌకర్యాలు అందించడం ముఖ్యమా.. మూసీ సుందరీకరణ అవసరమో తేల్చుకోవాలి. వాస్తవానికి మాకు రెండూ ముఖ్యమే.. కానీ ముందు పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత సుందరీకరణ చేసేవాళ్ళం. కాంగ్రెస్ ప్రభుత్వానికి దిశ, దశ లేదు. ఎలా ఆర్థిక వనరులు సమకూర్చుకుంటారో కూడా తెలియడం లేదు. ఒక బస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాష్టికానికి ఓ వ్యక్తి గుండెపోటుతో చనిపోయారని తెలిసింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఆవేదన చెందకండి.. మీకు అండగా బీజేపీ ఉంటుంది" అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

-మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

**ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు.**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి.

మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు.

బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

హైడ్రా కూల్చివేతలకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదని స్పష్టం చేశారు. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్, బీజేపీ సహా విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మద్దతుగా బీజేపీ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి హైడ్రా కూల్చివేతలపై స్పందించారు. తాను మరోసారి స్పష్టంగా చెబుతున్నానని... గతంలో అనుమతులు ఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేయదని పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఓఆర్ఆర్‌ను నిర్మించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మిస్తోందన్నారు.

## ప్రక్షాళన పేరుతో విహారయాత్రలా....

**హైదరాబాద్ :** మూసీ ప్రక్షాళన తెలంగాణ రాజకీయాల్లో రచ్చకు దారితీసిన అంశం. దీనిపై అపోజిషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. అధికార పార్టీ లీడర్లు మాత్రం అదే మూసీ సుందరీకరణ కోసం అధ్యయనమంటూ విదేశీ పర్యటనలు చేస్తున్నారు. ఇది ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. అనుమానాలు.. అభ్యంతరాలపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం వదిలేసి.. పవర్లో ఉన్న పార్టీ లీడర్లు స్టడీ టూర్కు వెళ్లడం ఏంటంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.మూసీ ప్రక్షాళనకు నిర్ణయం తీసుకునే ముందే సీఎం రేవంత్ రెడ్డి సౌత్ కొరియా వెళ్లి..హన్ నదిని పరిశీలించి వచ్చారు. ఆ తర్వాతే..మూసీ ప్రక్షాళన కోసం చర్యలు చేపట్టారు. డీపీఆర్ కోసం ఓ సంస్థకు బాధ్యతలు అప్పగించారు. అంతలోపు మూసీ పరివాహక ప్రాంతంలో సర్వేలు, మార్కింగ్చేసే ప్రాసెస్ జరుగుతోంది. మూసీ పరివాహక ప్రాంతవాసుల్లో ఉంటున్న జనాలను ఒప్పించి మరో చోటకు తరలించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. ఇలా ఓ వైపు అంతా పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతూ ఉంటే.. సడెన్ గా ఇప్పుడు మంత్రులు, వలస ఎమ్మెల్యేలు, కొందరు అధికారులు హన్ నదిపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాకు వెళ్లడం ఎందుకనే చర్చ సాగుతోంది.స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి సియోల్ వెళ్లి, హాన్ నదిని చూసి, మూసీ ప్రక్షాళను ఏం చేయాలో డిసైడ్ అయ్యాక.. ఇప్పుడు మళ్లీ ఇద్దరు మంత్రులు, వలస ఎమ్మెల్యేలు వెళ్లి హాన్ నదిని చూసి మాత్రం చేసేదేముందన్న సందేహం కలుగుతోందట చాలా మందిలో. ఎందుకంటే మూసీ పునరుజ్జీవంపై సందేహాలు ఉన్నది ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు. అవసరమైతే బీఆర్ఎస్, బీజేపీ నేతలను సియోల్ తీసుకెళ్లి వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలి.అంత ఈజీ కాదనుకుంటున్న మూసీ ప్రక్షాళను ఏవిధంగా సుసాధ్యం చేయాలనుకుంటున్నారో హాన్ నదిని ప్రత్యక్షంగా చూపించి అర్థమయ్యేలా చేయాలి. కానీ అది వదిలేసి అల్రెడీ సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి హాన్ నదిపై స్టడీ చేసి. పనులే మొదలుపెట్టాక.. ఇప్పుడు మంత్రులు, వలస ఎమ్మెల్యేలు వెళ్లి మాత్రం ఉపయోగం ఏంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఇందులో భాగంగా సియోల్ వెళ్లిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్యనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా చెప్పే అవకాశమూ లేకపోలేదనే చర్చ సాగుతోందిజ అయితే ప్రభుత్వం తీసుకెళ్తానంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు సియోల్కు వస్తారా అన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. వాళు వస్తారో రారో.. సియోల్కు మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లే ముందు ప్రతిపక్ష పార్టీల నేతలను ఆహ్వానించి ఉండాల్సిందన్న వాదన వినిపిస్తోంది.

## సంపాదకీయం

# పెంచి పోషించిన ఐసీస్ కాటు వేస్తే

"ప్రపంచాన్ని వణికిస్తున్న సమస్య ఉగ్రవాదం. టెర్రరిజంపై రాజీలేని పోరాటం చేస్తున్నాం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పని చేసే దేశాలకు సాయం చేస్తాం" నిత్యం అమెరికా చెప్పే కబుర్లు ఇవి. కానీ, అగ్రరాజ్యం పైకి చెప్పేది ఒకటి. లోపల చేసేది మరొకటి. చారిత్రక వాస్తవాలను పరిశీలిస్తే ఈ రోజు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉగ్రకల్లోలానికి అసలు ముద్దాయి అమెరికా అని చెప్పక తప్పదు. ఉగ్రవాదానికి పెంచి పోషించేది ఆ దేశమే. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేది ఆదేశమే. అమెరికా తన స్వార్థం కోసం ఆడిన వికృత క్రీడలో నుంచి పుట్టిన విష వృక్షమే ఐసిస్. ఇరాక్ లో 1999లో జమాత్ అల్ తాహిద్ వల్ జిహాద్ పేరుతో ఓ ఉగ్రసంస్థ పుట్టింది. ఆ సంస్థ అల్ ఖైదాతో దోస్తీ కట్టింది. 2003లో ఇరాక్ మీద మీద అమెరికా దాడులు చేస్తున్న నేపథ్యంలో ఈ సంస్థ ఎదురు దాడులకు దిగింది. 2006లో ఇతర సున్నీ తీవ్రవాద సంస్థలతో కలిసి ముజాహిదీన్ షురా కౌన్సిల్ గా రూపాంతరం చెందింది. కొద్దికాలం తర్వాత ఇస్లామిక్ స్టేట్ ఇన్ ఇరాన్ గా పేరు మార్చుకుంది. అబుబకర్ అల్ బాగ్దాదీ చీఫ్ గా వ్యవహరించారు. ఆయన నేతృత్వంలోని ఈ సంస్థ ఎన్నో కిరాతకాలకు పాల్పడింది. అదే సమయంలో సిరియాలో అంతర్యుద్ధం మొదలయ్యింది. ఈ సంస్థ అక్కడికి మకాం మార్చింది. సున్నీలు ఎక్కువగా ఉండే ప్రాంతాలపై పట్టు పెంచుకుంది. 2013 ఏప్రిల్ లో సిరియాలోని అల్ ఖైదా అనుబంధ సంస్థ జభాట్ అల్ సుస్రా ఫ్రంట్ ను తనలో కలుపుకుంది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియాగా మారింది. 2014లో అల్ ఖైదాకు దూరం అయ్యింది. ఆ తర్వాత రక్తపుటేరులు పారించింది. ప్రస్తుతం ఇరాక్ , సిరియాలోని ఆయిల్ బావులను తమ చేతుల్లో పెట్టుకుని రోజు రోజుకు తన పరిధిని పెంచుకుంటున్నది. 2003లో అమెరికా ఇరాక్ మీద యుద్ధానికి దిగింది. ఆ దేశంలో అణు ఆయుధాలు ఉన్నాయనే కారణంతో వైమానిక దాడులకు పాల్పడి సద్దాం హుస్సేన్ పాలనను కూల్చివేసింది. ఆ తర్వాత ఇరాక్ లో అధికార శూన్యత ఏర్పడింది. యద్ధం తర్వాత ఇరాక్ ను పునర్నిర్మించడంలో అమెరికా విఫలం అయ్యింది. ఆ సమయంలో ఉగ్రవాద గ్రూపులు పెరిగేందుకు మద్దతు ఇచ్చింది. అమెరికా షియా ఆధిపత్య ప్రభుత్వాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నించింది. ఈ నిర్ణయం సున్నీల ఆగ్రహానికి కారణం అయ్యింది. అప్పుడే సిరియాలో అంతర్యుద్ధం మొదలయ్యింది. సిరియా అధినేత అసద్ వ్యతిరేక తిరుగుబాటుదారులకు అమెరికా మద్దతు ఇచ్చింది. ఆ సమయంలో ఐసీస్ అమెరికా మద్దతుతో అసద్ కు యాంటీగా పని చేసింది. సిరియాలో బలంగా విస్తరించింది. తాను మద్దతు ఇచ్చిన ఐసీస్ ఏకు మేకై కూర్చుంటుందని అమెరికా తెలిసేందుకు ఎంతో సమయం పట్టలేదు. కొద్ది నెలల్లోనే అదే ఉగ్రసంస్థ అమెరికాకు ఎదురు తిరిగింది. సిరియాలోని చమురు బావులను అమెరికా ఆధీనంలోకి తీసుకోకుండా ఐసీస్ తన కంట్రోల్ లోకి తీసుకుంది. అమెరికా ఐసీస్ మీద దాడులకు దిగింది. ఉగ్రసంస్థను ఎదుర్కొనేందుకు స్థానిక దళాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఆర్థికసాయం చేసింది. అయినప్పటికీ అమెరికా ఐసీస్ని కంట్రోల్ చేయలేకపోయింది. స్వప్రయోజనాల కోసం దేశాల అధినేతలే ఉగ్రవాదానికి కొమ్ము కాస్తే అది ఏనాటికైనా మానవజాతి మనుగడకే పెను సవాలుగా మారుతుందన్న విషయం ఐసీస్ తిరుగుబాటుతో రుజువైంది. పాముకు పాలు పోసి పెంచిందీ.. పడగ విప్పి బుసలు కొడుతున్న పాముపై పోరాడుతున్నది అమెరికానే. నెత్తుటి క్రీడ ఆడిన అల్ ఖైదా, ఐసీస్ మూలాలు పరిశీలిస్తే అవి తేలేది అమెరికాలోనే. లాడెన్ మృతితో అల్‌ఖైదా ఉగ్రవాదం మటుమాయమైందని ప్రపంచమంతా భావించింది. కానీ, అల్ బాగ్దాదీ నేతృత్వంలో ఐసీస్, అల్‌ఖైదా కన్నా తీవ్రంగా, అంతకు మించి క్రూరంగా విజృంభించింది. అల్ బాగ్దాదీని బలం పెరిగేలా చేసింది లాడెన్ అయినప్పటికీ, లాడెన్‌ను సృష్టించింది అమెరికానే. ఈ మొత్తం కల్లోలానికి అసలు కారణం అమెరికానే. ఎవడు తీసుకున్న గోతిలో వాడే పడతాడు. ఇది చరిత్ర చెప్పిన నిజం. అమెరికా విషయంలో రుజువైంది. స్వార్థం కోసం ఆడుతున్నవికృత క్రీడలోంచి పుట్టుకొచ్చిన మొక్కే విష వృక్షమై అగ్రరాజ్యాన్నే కబలించే ప్రయత్నం చేసింది. నిజానికి ఉగ్రవాదంపై పోరు విషయంలో అమెరికాను మించిన టెర్రరిస్టు ప్రపంచంలో మరెవరూ లేరు. ఎన్నో ప్రభుత్వాల్ని కూల్చింది. ఎంతోమంది నాయకుల్ని చంపింది. ఎన్నో కుట్రలు చేసింది. ఇప్పటికీ చేస్తూనే ఉంది.

# ఈ-వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు



వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్ పరికరాల విస్తరణకు దారితీసింది. దీని ఫలితంగా ప్రమాదకర ఈ-వ్యర్థాలు పెరగడం, అవి పర్యావరణం ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రతికూలమైన ప్రభావాలను చూపుతున్నాయి. భారతదేశం ప్రపంచ దేశాలలోనే ఈ-వ్యర్థాలను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశాల జాబితాలో చేరింది. గ్లోబల్ ఈ వేస్ట్ మానిటర్ 2020 ప్రకారం, భారతదేశం 2019 సంవత్సరంలో సుమారు 3.2 మిలియన్ మెట్రిక్ టన్నుల ఈ - వ్యర్థాలను ఉత్పత్తి చేసి ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచింది. దక్షిణ భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం, దాని అభివృద్ధి చెందుతున్న సమాచార, సాంకేతిక రంగం. పట్టణీకరణ కారణంగా ఈ - వ్యర్థాల పెరుగుదల రోజురోజుకి పెరుగుతుంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో సహా దేశంలోని అన్ని పట్టణ కేంద్రాలు ఆర్థిక వృద్ధి, పట్టణీకరణను ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరిగింది. అంటే ఈ-వ్యర్థాల ఉత్పత్తి కూడా పెరిగింది. ఇది దేశంలోని సాంకేతిక అభివృద్ధి, ఉత్పత్తుల పట్ల అధిక ఆకర్షణ, మానవ అవసరాలు మారుతున్నట్లు సూచిస్తుంది. డిజిటల్ ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలు కూడా డిజిటల్ పరికరాలు, వాటి సేవల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఎక్కువ మందికి లాభదాయకంగా ఉండడం, పౌరులు స్మార్ట్‌ఫోన్లు కంప్యూటర్లను కొనుగోలు చేయడం, వినియోగించడంతో ఈ-వ్యర్థాల ఉత్పత్తి పెరగడానికి దారితీసింది.

భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణలో ఈ - వ్యర్థాల సంక్షోభం అనేక సవాళ్లను కలిగి ఉంది. దీనికి తక్షణ చర్యలు అవసరం. గణాంకాల ప్రకారం తెలంగాణలో 2020 సంవత్సరంలో 2.2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈ వేస్ట్ ఉత్పత్తి జరిగింది. ఇటీవల అధ్యయనాల ప్రకారం తెలంగాణలో ఈ వ్యర్థాలు ఉన్న ప్రాంతాల్లో లెడ్ స్థాయిలు ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితులను మించి ఉన్నాయి. ఈ - వ్యర్థాలు నిర్వహణ నియమాలు 2016 ఉనికిలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికారిక రీసైక్లింగ్ కార్యకలాపాలు ఐదు శాతం కంటే తక్కువ ఉన్నందున వాటి అమలు సవాలుగా మిగిలిపోయింది. ఈ ముఖ్యమైన సమస్యను ప్రభుత్వం సమర్థవంతంగా పరిష్కరించాలి. ప్రజలలో అవగాహన కలిగించడం, సుస్థిర విధానాలతో సమాజాన్ని ఉత్తేజ పరచడం, ప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు రీసైక్లింగ్‌తో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి కార్యకలాపాలు ఈ - వ్యర్థాల యాజమాన్యానికి మార్గాన్ని సుగమం చేస్తాయి. తెలంగాణా టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణను పరిగణలోనికి తీసుకుని సుస్థిరమైన ఈ - వ్యర్థాల నిర్వహణ పద్ధతులకు ప్రాధాన్యతనివ్వాలి. అంతిమ లక్ష్యం కేవలం ఈ వ్యర్థాలను నిర్వహించడం నియంత్రించడం మాత్రమే కాదు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను పునర్వినియోగపరచడం, రీసైకిల్ చేయడం. ఇది మాత్రమే రాబోయే తరాలకు సుస్థిర భవిష్యత్తును నిర్మిస్తుంది.

వ్యాపార ప్రకటనలు, సోషల్ మీడియా ద్వారా నడిచే వినియోగదారుల సంస్కృతి ఎలక్ట్రానిక్ పరికరాలను తరచుగా కొనుగోలు చేయడం, విస్మరించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఈ - వ్యర్థాలు పేరుకు పోవడానికి గణనీయంగా దోహదపడుతుంది. తెలంగాణ రాష్ట్రం టెక్నాలజీ హబ్‌గా, ఈ - వ్యర్థాలు ఉత్పత్తికి కేంద్ర బిందువుగా మారింది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ప్రకారం 2020 సంవత్సరంలో రాష్ట్రం 2.2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఈ - వ్యర్థాలను ఉత్పత్తి చేసింది. పెరుగుతున్న పట్టణీకరణ, సాంకేతిక అభివృద్ధి కారణంగా ప్రతి ఏటా దాదాపు 10 నుండి 15% వరకు పెరుగుతుందని అంచనా. హైదరాబాద్ నగరంలో అనేక సాంకేతిక సంస్థలు, జనాభా ఉన్న కారణంగా ఈ-వ్యర్థాల ఉత్పత్తి దాదాపు 60 శాతం హైదరాబాదులోనే ఉంది. అంతేకాకుండా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం తెలంగాణలో 90 శాతం ఈ-వ్యర్థాలు అనధికారిక రంగం ద్వారా ప్రాసెస్ చేయబడుతుందని అంచనా వేయబడింది. దీనికి సరైన భద్రతా చర్యలు, రీసైక్లింగ్ పద్ధతులు లేవు. ఇలాంటి చర్యల వల్ల అనారోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతున్నాయి.

# చరిత్రమరిచిన జర్నలిస్టు గణేశ్ శంకర్

భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో ఎన్నో త్యాగాలు చేశారు. అందులో కొందరు గుర్తింపు లేకుండా పోయారు. ఆలాంటి వారిని సందర్భం వచ్చినప్పుడల్లా గుర్తు చేసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీసిన రెండు రోజుల తరువాత, మరొక అమర వీరుడు భారత దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. 40ఏళ్ల వయసులో ఒక లక్ష్యం కోసం ప్రాణా లను పోగొట్టుకున్న అసలు సిసలైన దేశ భక్తుడు. అయితే దురదృష్ట వశాత్తూ చాలామంది ఆయనను, ఆయన త్యాగా న్ని మరచి పోయారు. ఆయన భగత్ సింగ్ లాంటి విప్లవ వీరులతో కలిసి పోరాడిన స్వాతంత్ర్య పోరాట యోధుడు, పాత్రికేయుడు, భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు, జాతీయోద్యమ కారుడు. అను వాదకుడు, ముఖ్యంగా హిందీ వార్తాపత్రిక "ప్రతాప్" వ్యవస్థాపక సంపాదకుడిగా సుపరిచితుడు. ఒక వార్తా పత్రిక వేదికగా,18 సంవత్సరాల పాటు బ్రిటిష్ వలస పాలనపై రాజీ లేని పోరు సల్పి పోరాడిన దమ్మున్న ఎడిటర్. విద్యార్థి ఆయనే గణేశ్ శంకర్ విద్యార్థి. అరుదైన వ్యక్తిత్వం కలిగిన గణేష్ శంకర్ తనకు తానే తన పేరు చివర "విద్యార్థి" (జ్ఞానాన్ని కోరేవాడు) అనే పదాన్ని చేర్చుకున్నాడు. గణేశ్ శంకర్ విద్యార్థి (26 అక్టోబర్ 1890 - 25 మార్చి 1931) ఫతేపూర్ జిల్లా హాథ్‌గావ్ అనే గ్రామంలో ఒక క్షత్రియ కుటుంబంలో జన్మించాడు. మంగోలి అనే గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసే తండ్రి జయ నారాయణ్ శిక్షణలో ప్రాథమిక విద్యను అభ్యసించి తర్వాత మంగోలి, విదిశలలో హైస్కూ లు విద్య చదివాడు. పేదరికం కారణంగా చదువు కొనసాగించ లేక గుమాస్తాగా, అధ్యాపకునిగా కాన్పూరులో పనిచేశాడు. ప్రజా జీవితం పట్ల, జర్నలిజం పట్ల ఆసక్తి కలిగివుండి జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. విప్లవ భావాలను ప్రచారం చేస్తున్న కర్మయోగి, స్వరాజ్య అనే హిందీ ఉర్దూ పత్రికలకు ఆయన పంపిణీ దారుగా పనిచేస్తూ క్రమేపీ ఆ పత్రికలలో రచనలు చేయడం ప్రారంభించాడు. ఆ క్రమంలో "విద్యార్థి" అనే కలం పేరును పెట్టు కున్నాడు. ఆయన ప్రతిభ చూసి పండిట్ మహావీర్ ప్రసాద్ ద్వివేది 1911లో తన హిందీ సాహిత్య మాసపత్రిక "సరస్వతి"లో ఉప సంపాదకునిగా ఉద్యోగం ఇచ్చాడు. అయితే సాహిత్యం కంటే వర్తమాన విషయాలు, రాజకీయాలలో ఉన్న ఆసక్తితో హిందీ రాజకీయ వారపత్రిక "అభ్యుదయ"లో ఉప సంపాదకునిగా ఆయన చేరాడు. 1913లో కాన్పూరుకు తిరిగి వచ్చి పాత్రికేయుడిగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా తన జీవితాన్ని మలుచు కున్నాడు. "ప్రతాప్" అనే విప్లవాత్మక వారపత్రికను స్థాపించి తను మరణించే వరకు 18 సంవత్సరాలపాటు నడిపాడు. ఆ పత్రిక అనతి కాలంలోనే అన్నిరకాల అణచివేతలు వ్యతిరేకంగా పోరాడే పత్రికగా గుర్తింపు పొందింది. ఆ పత్రిక ద్వారా గణేష్ శంకర్ రాయబరేలీ రైతుల పక్షాన, కాన్పూరు మిల్లు కార్మికుల పక్షాన నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఫలితంగా పలుమార్లు న్యాయస్థానాలలో అభియోగాలను ఎదుర్కొని భారీ జరిమానాలను చెల్లించాడు. ఐదు సార్లు జైలుకు వెళ్ళి వచ్చాడు. 1916లో లక్నోలో మహాత్మా గాంధీని ఆయన తొలిసారి కలిసి జాతీయోద్యమం లో చేరాడు. 1917-18లలో హోమ్ రూల్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. కాన్పూర్ జౌళీ కార్మికుల మొదటి సమ్మెను ముందుకు నడిపించాడు. 1920లో ప్రతాప్ దినపత్రిక ఎడిషన్‌ను ఆరభించాడు. అదే ఏడాది రాయ్‌బరేలీ రైతాంగ పోరాటంలో అరెస్ట్ అయ్యి రెండేళ్ళు కఠిన కారాగారశిక్ష అనుభవించాడు. 1922లో విడుదలైన వెంటనే ఫతేగఢ్‌లో ఒక సభలో రాజ్య ద్రోహాన్ని ప్రేరేపించే విధంగా ప్రసంగించాడనే కారణంతో తిరిగి వెంటనే అరెస్టు చేశారు. ఫతేగఢ్‌లో జరిగిన ప్రావిన్షియల్ పొలిటికల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడిగా శంకర్‌కు దేశద్రోహ ప్రసంగానికి జైలు శిక్ష విధించ బడింది. 1924లో భగత్‌సింగ్ కు సన్నిహితుడై ఆయన భగత్‌సింగ్‌తో కలిసి పోరాడాడు. తరువాత చంద్రశేఖర్ అజాద్‌కు కూడా సన్నిహితుడయ్యాడు. 1925లో స్వరాజ్ పార్టీ తరఫున ప్రావెన్షియల్ శాసన సభలకు జరిగిన ఎన్నికలలో కాన్పూర్ నుండి శాసన సభ్యుడిగా ఎన్నికై 1929 వరకు కొనసాగాడు. 1929లో కాంగ్రెస్ పార్టీలో చేరాక తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు. 1928లో మజ్దూర్ సభను స్థాపించి మరణించే వరకూ నాయకత్వం వహించాడు. 1929లో యునైటెడ్ ప్రావిన్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. ఆ ప్రాంతంలో సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. 1930లో గోరఖ్ పూర్, న్యూ ఢిల్లీలలో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనాలకు హాజరయ్యాడు. అదే సంవత్సరం తిరిగి అరెస్టయి జైలుకు వెళ్ళాడు. గాంధీ - ఇర్విన్ సంధి ప్రకారం 1931 మార్చి 9న విడుదలయ్యాడు. కరాచీలో జరిగే కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కావాలని తయార వుతుండగా అదే సమయంలో కాన్పూరులో మత ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శంకర్ విద్యార్థి అల్లరి మూకల మధ్య నిలబడి వారిని వారించి వేలాది మంది అమాయకుల ప్రాణాలను కాపాడాడు. వారిలో హిందువులు, ముస్లిములు కూడా ఉన్నారు. ఈ ప్రయత్నంలో ఆయనను ఒక అల్లరి మూక దారుణంగా పొడిచి చంపింది.

# నిరసన ఉద్యమాల నగరం కోల్‌కతా !

అనాదిగా కోల్‌కతా నగరాన్ని 'సిటీ ఆఫ్ జోయ్ లేదా ఆనంద నగరం'గా పిలుస్తున్నాం. గత రెండు నెలలకు పైగా అదే ఆనంద నగరం "ఆక్రందల నగరం", "ఉద్యమాల నగరం" లేదా "ఊరేగింపుల నగరం"గా మారడం చూస్తున్నాం. 09 ఆగష్టు 2024న పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా నగరంలోని ఆర్ జి కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 31 ఏళ్ళ పిజీ ట్రైనీ డాక్టర్ అమానవీయంగా రేప్ చేయబడి హత్యకు కూడా గురైన ఘటనతో భారత పౌర సమాజమంతా నిరసనల ఆగ్రహజ్వాలలతో అట్టుడికి పోయింది. ఈ కేసులో అనుమానితుడిగా 33 ఏండ్ల సివిల్ వర్కర్‌ను 10 ఆగష్టున అరెస్టు చేయడం కూడా జరిగింది. రాష్ట్రమంతటా నిత్యం పెద్ద సంఖ్యలో మహిళలు నిరసనల ర్యాలీలు, న్యాయపోరాటాలతో నేటికీ ఆనంద నగరం ఆసాంతం నిరసనల నగరంగా మారి న్యాయం కోసం ఊరేగింపుల ఉద్యమాలతో వేడిక్కుతున్నది. ఈ కేసును కోల్‌కతా హైకోర్టు సిబిఐకి అప్పగించడం, దర్యాప్తు ప్రారంభించడం కొనసాగుతోంది. న్యాయం కోసం నగరమంతా ఒకేసారి దీపాలు ఆర్పి వేయడం, నినాదాలు చేయడం, కవితాత్మకంగా తమ నిరసన గళాలు విప్పడం, మమతా బెనర్జీ నేతృత్వపు టియంసి ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించడం లాంటి చారిత్రాత్మక ఉద్యమాల నెలవుగా నేడు కోల్‌కతా మారింది. నాటి నుంచి నేటి వరకు జూనియర్ డాక్టర్లు 10- డిమాండ్లతో నిరాహార దీక్షలు, దుర్గా పూజల్లో సహితం మహిళలు నిరసనలు తెలపడం, "జస్టిస్ ఫర్ ఆర్ జీ కర్" అంటూ నివేదించడం, సాధారణ ప్రజలు సహితం ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొనడం అనునిత్యం జరుగుతున్నాయి. ఈ ఉద్యమాల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఉద్యమకారులు జాగ్రత్త పడుతున్నారు. బిజెపీ, లెఫ్ట్, కాంగ్రెస్ లాంటి ప్రతిపక్ష పార్టీలను ఆమడ దూరం పెడుతున్నారు. న్యాయం కోసం జరుగుతున్న ఈ పోరాటం రానున్న రోజుల్లో మమత ఓటు బ్యాంకును కొల్లగొట్టే అవకాశాలు కూడా లేకపోలేదని అంటున్నారు. ఈ కేసులో న్యాయం కావాలంటూ మమత బెనర్జీపై అపారమైన ఒత్తిడిని పెంచడం, ప్రజాభిమానం కలిగిన టియంసీ నేడు ఆత్మరక్షణలో పడడం చూస్తున్నాం. నేడు సాధారణ పౌర సమాజం, ముఖ్యంగా మధ్య తరగతి మమతా బెనర్జీ అభిమాన జనం సహితం న్యాయం కావాలని ఊరేగింపుల్లో పాల్గొనడం, రాష్ట్రం స్కాములు/దోపిడీల నిలయంగా మారడం, వైద్య ఆరోగ్య శాఖకు అవినీతి చెదలు పట్టడం, నిరుద్యోగం పెరగడం, ఉద్యోగాల ఎంపికల్లో మంత్రుల కనుసన్నల్లో అక్రమాలు చోటు చేసుకోవడం, పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు కేటాయించడం, పెట్టుబడులు పలుచబడడం, ఎన్నికల్లో హింసను ప్రోత్సహించడం, అభివృద్ధి కుంటుపడడం, ఆర్థికంగా రాష్ట్రం చితికి పోవడంతో రానున్న రోజుల్లో ప్రజాగ్రహం ఉవ్వెత్తున ఎగిసిపడుతూ మమతా బెనర్జీకి ఈ కేసు పంటి కింద రాయి వలె మారడం, తన ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా మారడం జరుగవచ్చు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల సపోర్టు కూడా పొందిన ఈ న్యాయ పోరాట ఉద్యమాల్లో ఆయా వర్గాలు నేరుగా నిరసనల్లో పాల్గొనడం లేదు. ప్రభుత్వ ఉచిత పథకాలు, జీవనోపాధులు పొందుతున్న పేదలు ఈ కేసులో ఉద్యమించే విషయంలో పునరాలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. నేడు బెంగాల్ ముస్లిమ్ ఓటు బ్యాంకు కూడా టిఎంసీ పాలనను క్షుణ్ణంగా పరిశీలించడం ప్రారంభించిన ప్పటికీ వారు మమతను విడిచి దూరం జరగడం అంత సులభమేమీ కాదని తెలుస్తున్నది. నేటి పశ్చిమ బెంగాల్ ఆర్ జీ కర్ కేసు పరిష్కారం మమతకు జీవన్మరణ సమస్యగా మారింది. తనకు వ్యతిరేకంగా తమ ఓటర్లు నిరసనలు పెంచితే దాని ప్రభావం రానున్న రోజుల్లో రాజకీయ సవాళుగా మారి ఎన్నికల్లో టిఎంసీకి ప్రాణ సంకటంగా కూడా మారే ప్రమాదం కూడా లేక పోలేదు. ఈ కేసులోను నీరుగార్చడానికి సాక్షాలు, రుజువులను రూపుమాపే లేదా తారుమారు చేసే ప్రయత్నాలు ప్రభుత్వం లేదా పోలీసు వర్గాలు చేస్తే భవిష్య త్తులో మమతకు చిక్కులు మరింతగా పెరిగే ప్రమాదం కూడా ఉన్నట్లు విశ్లేషిస్తున్నారు. నేడు మమత ముందున్న ఏకైక మార్గం ఆర్ జీ కర్ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి నేరస్తులకు తగిన శిక్ష పడే విధంగా అడుగులు వేయడం తప్పనిసరి అవుతున్నది. రానున్న రోజుల్లో "జస్టిస్ ఫర్ ఆల్", "జస్టిస్ ఫర్ ఆర్ జీ కర్" సత్వరమే లభిస్తుందని, దోషులను ఉరి తీస్తేనే ప్రజాగ్రహంపై నీళ్లు చల్లినట్లు అవుతుందని మమత భావించాలి, ప్రజలకు/మహిళలకు కనీస భద్రతను కల్పించి మనోధైర్యం పెంచాల్సిందిగా బెంగాలీ పౌర సమాజం కోరుకుంటున్నది.

# జహీరాబాద్ మండల టౌన్ ఎస్ జి టీ యు నూతన కమిటీల ఎన్నిక.



**అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా)** జహీరాబాద్ నియోజకవర్గ ము ఎస్ జి టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య జిల్లా నాయకులు అమృత్ ఆధ్వర్యం లో జి యు పీ యస్ నందు జహీరాబాద్ మండల జహీరాబాద్ టౌన్ యస్ జి టి యు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారులుగా జిల్లా నాయకులు అమృత్ , ఝరాసంఘం మండల ప్రధాన కార్యదర్శి పాండు పర్యవేక్షించారు.జహీరాబాద్ మండల కమిటి అధ్యక్షులుగా,డాక్టర్ శివ శంకర్ గోవింద్ పూర్,అధ్యక్షులుగా విశ్వనాథ్ సత్వర్, ప్రధాన కార్యదర్శిగా దయాకర్ , మలచెల్మ ఉపాధ్యక్షులుగా ఇంద్ర కాశింపూర్ యూసుఫ్ హగ్గెల్లి కోశాధికారిగా రాజేంద్ర ప్రసాద్ జిల్లా కౌన్సిలర్ శివకుమార్,అల్గోల్.అట్లాగే జహీరాబాద్ టౌన్ కమిటి అధ్యక్షులు నాగరాజు హెూతి అధ్యక్షలుగా షకీల్ భరత్ నగర్ ప్రధాన కార్యదర్శిగా సుకుమార్ అల్లిపూర్ ఉపాధ్యక్షులుగా సువర్ణ రామ్ నగర్ వెంకటేశం హుగ్గెల్లి ,జిల్లా కౌన్సిలర్ విజయ్ కుమార్ , సత్వర్ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల మరియు టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ యస్ జి టి య సంఘ అభివృద్ధి కోసం యస్ జి టి సమస్యల కోసం ముందుండి పోరాడ తామని తెలపడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య మాట్లాడుతూ . నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు నూతన కమిటీ సభ్యులకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ. యస్ జి టి ఆత్మగౌరవ కోసం మన యస్ జి టి ఉపాధ్యాయులందరు ఏకం కావాలని యస్ జి టి సమస్యలను సాధించుకోవాలని పిలుపునివ్వడం జరిగింది.

# ఆర్థిక భారం కడు పేదరికం - కడతేరిన విద్య కుసుమం





**- దాతల సహాయానికై భాధిత కుటుంబం ఎదురుచూపు**

**- ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా సంఘాల విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో ఆర్థిక భారంతో విద్యా కుసుమం నేలరాలింది.కడుపేదరికం అడ్డుగా ఉన్న అధిగమించి ప్రభుత్వ పాఠశాలలో, మోడల్ స్కూల్ లో గురుకులాలలో తమ ప్రతిభను నిరూపించి విద్యను అభ్యసించి భారతీ పుత్రికలుగా పేరు గడించినా పేదరికం కాటుకు బలికాక తప్పడం లేదు.ఇందుకు ఉదాహరణ మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన ముగ్గురు అక్క చెల్లెల దీనగాథ మనసున్న ఎవరినైనా కదిలిస్తుంది. వివరాల్లోకి వెళితే...ఎడ్లపల్లి గ్రామానికి చెందిన మంథని దుర్గమ్మ - దుర్గయ్యలకు ముగ్గురు సంతానం వనిత (23 ) ఐశ్వర్య (22) సౌమ్య( 17) ఆణిముత్యాల లాంటి కూతుళ్లు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు విద్యపై ఆసక్తి పెంచుకున్న ఈ ముగ్గురు చిన్నారులు పేదరికం వెన్నంటే ఉన్న ప్రాథమిక విద్య నుంచే అంచలంచలుగా ఎదుగుతూ విద్యాభ్యాసం కొనసాగిస్తూ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవుతూ వస్తున్నారు. వీరి విద్యాభ్యాసం కొనసాగుతుండగానే విధి వంచించి ఈ చిన్నారుల తల్లిని కాలం కాటేసి తీసుకుపోయింది.తల్లిమరణంతో ఈ చిన్నారులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారు.వీరి కుటుంబం దిన దిన గండం నూరేళ్ల ఆయుషు అన్న చందగా మారింది.వనిత తన చెల్లెళ్ళ చదువు కోసం తన చదువును పదవ తరగతి ఆనంతరం పై చదువులకు వెళ్లకుండా మానేసి తన తండ్రితో పాటు సమానంగా కూలి పని చేస్తూ చెల్లెళ్ళ ను చదివిస్తూ తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ వస్తుంది.ఈ క్రమంలోనే తల్లి దుర్గమ్మ ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలై వైద్యానికి డబ్బులు లేక కన్న పిల్లలను భర్తను ఈ లోకం విడిచి వెళ్లిపోయింది.దుర్గమ్మ మరణంతో వారి కుటుంబం నిస్సహాయ స్థితికి చేరుకున్నది.తండ్రి పనిచేస్తే తప్ప పూటగడవని కుటుంబానికి పెద్ద కూతురు పెద్ద దిక్కుగా మారింది. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ చెల్లెళ్లను చదివిస్తూ వస్తోంది.ఈ నేపథ్యంలో చిన్న చెల్లెలు సౌమ్య తల్లి మరణాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురై పేదరికం నెట్టుకు రాలేక అక్టోబర్ 20న గడ్డి మందు సేవించి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించగా ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ 21న ఆసుపత్రిలోనే సౌమ్య మరణించింది.సౌమ్య మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పేదరికంతో అటుతల్లి ఇటు చెల్లి మరణించడంతో ఇద్దరు చిన్నారులు విలపిస్తున్నారు.దీన స్థితిలో అన్నార్తులైనటువంటి ఈ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుని ఆర్థిక సహాయ సహకారాలు అందించి మనస్తైర్యం నింపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.అలాగే సౌమ్య దినకర్మలకు దయార్థ హృదయం కలిగిన దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని ఆ కుటుంబం వేడుకుంటుంది.సహాయ సహకారాలు అందించే వారు ఈ నంబర్ కు ఫోన్ పే 73960 21499 చేయగలరని ముకుళిత హస్తాలతో ప్రాధేయ పడుతున్నారు.

చిన్నారి సౌమ్య నేపథ్యం.... జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్ రెండవ సంవ్సతరం చదువుతున్న విద్యార్థిని మంథని సౌమ్య కుటుంబం రేక్కాడితేనే గాని డోక్కాడని కటికా నిరుపేదలు డబ్బులు లేకా తల్లి అనారోగ్యంతో చనిపోయి 8 నెలలు గడుస్తున్నది.తల్లిని మర్చి పోలేక మనస్థాపం చెంది 20 ఆదివారం రోజున సుమారు రాత్రి 8 గంటల ప్రాంతంలో గడ్డిమందు త్రాగినది వెంటనే పరకాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం 21 సోమవారం రోజు ఉదయం వరంగల్ ఎం జి ఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ రాత్రి 10:50 గంటల ప్రాంతంలో చనిపోయినది.22 మంగళవారం రోజు స్వగ్రామం ఎడ్లపల్లి మండలం మలహర్ రావు జిల్లా జయశంకర్ భూపాలపల్లికి తీసుకువచ్చారు.విషయం తెలువగానే అంత్యక్రియల కార్యక్రమానికి వెళ్లి బౌతికాయానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మీకు టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ అండా ఉంటుందని మనో ధైర్యాన్ని నింపి భరోసా ఇవ్వడం జరిగినది.అనంతరం ప్రిన్స్ పాల్ 10 వేల రూపాయలు అందజేశారు.తల్లి చనిపోయినప్పుడు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఆంబాల ప్రభన్నకు ఫోన్ చేసి విషయం తెలుపగా అన్న స్పందించి వెంటనే మంథని బాలుర గురుకుల పాఠశాల కళాశాల ఉపాధ్యాయులకు తెలుపడంతో వారి సహకారంతో లాస్ట్ రోజు కార్యక్రమానికి 1 క్వింటాల్ రైస్ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి దార మధు, ప్రిన్సిపాల్, హౌజ్ మాస్టర్, హెల్త్ సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే పాఠశాలలో క్రీడలు పరిశీలన

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 2024 - 25 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ మీట్ భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి క్రీడలను పరిశీలించారు అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని, పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు బాలాజీ సింగ్ నీ కళాశాల ప్రిన్సిపల్ ఉషారాణి పలువురు సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలలో శరీరక దృఢత్వం, మానసిక వికాసం కోసం క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీలకు ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థినిలకు చదువుతోపాటు ఆటలు ఎంతో అవసరమని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలోని కౌన్సిలర్ షానవాజ్ ఖాన్ సోదరుడు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని మృత దేహాన్ని సందర్శించి ,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృ%శీ%గి ఆనంద్ కుమార్, నాగమణి, బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్ మెంట్ క్లబ్ సౌజన్యంతో విద్యార్థులకు క్రీడా డ్రస్సులు పంపిణీ





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిజెపి జిల్లా నాయకుడు బండేల రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పుస్తకాలు మరియు 50 జతల క్రీడా దుస్తులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు డ్రస్సులు అందించడం చాలా సంతోష%శీ%గా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటరమణ,ఉపాధ్యాయులు సి. నారాయ గౌడ్, నరసింహ, యాదయ్యగాడ్, శ్రీవిత, పాండు, దాసు, మన్సూర్ గోపాల్, జనందరెడ్డి నరసింహగౌడ్, మరియు కల్వకుర్తి బిజెపి మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ ,బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు తీవ్ర అనారోగ్యం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 15 మంది విద్యార్థులు కుక్కల్లా అరుస్తూ తీవ్ర అనారోగ్యాల గురయ్యారు. శుక్రవారం చికిత్స కోసం జహీరాబాద్ ఏరియా దవాఖానకు తీసుకురాగా విద్యార్థులు కుక్కల్లా అరుస్తూ ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గత రెండు మూడు రోజులుగా తీవ్ర అనారోగ్యాల గురై కుక్కల అరవడం చేస్తున్నారని తోటి విద్యార్థులు తెలిపారు. విద్యార్థులను అనారోగ్యాల గురికావడంతో కేజీబీవీ పాఠశాల సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకపోగా అక్కడ చికిత్సలు చేశారు.పరిస్థితి విషమించడంతో 11 మంది విద్యార్థినిలను జహీరాబాద్ ఏరియా దవాఖానకు తీసుకురావడం జరిగింది. తీవ్రంగా దగ్గడంతో పాటు కుక్కల అరవడం చేయడంతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో సరైన ఆహారం, నీరు సరఫరా చేయకపోవడంతో విద్యార్థులు అనారోగ్యాలకు గురికావడం జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు తగు విచారణ చేసి విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త



RESTRICTED

1245/312/2022-BENGALURU - BCAS /E-230368
भारत सरकार / GOVERNMENT OF INDIA
नागर विमानन मंत्रालय / MINISTRY OF CIVIL AVIATION
नागर विमानन सुरक्षा ब्यूरो / BUREAU OF CIVIL AVIATION SECURITY
उड़ान भवन, सफदरजंग हवाई अड्डा / UDAAN BHAWAN, SAFDARJUNG AIRPORT
नई दिल्ली - 110003 / NEW DELHI - 110003.

Date: 25.10.2024

OFFICE MEMORANDUM

Subject: Exemption for handling of restricted items-reg

In view of inconvenience to the pilgrims of Sabarimala, DG BCAS by powers conferred under rule 45 (2) and rule 52 (2) of the Aircraft (Security) Rules, 2023, hereby accords exemption to provisions contained in serial No 22 (coconut) of Annexure- II of Addendum to AvSec Order 2/2022 issued on 19.1.2023. *Coconuts carried by pilgrims to Sabarimala in "irumudi" shall be allowed in aircraft cabin, till the duration of Mandalam-Makaravilakku pilgrimage (i.e. upto 20.1.2025)*

2. The exemption granted shall be subject to satisfaction of screener, after screening the items through X-ray, ETD and physical check.

3. This exemption order shall come into force with immediate effect and shall remain valid till 20.1.2025.

Zulfiquar Hasan, IPS
Director General
25/10/24.

Distribution: As per standard list attached.



**అగ్ని ధార న్యూస్ శబరిమల :** కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ శబరిమల అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని అయ్యప్ప భక్తులకు తీపి కబురు అందించింది. వివరాల్లోకి వెళితే.. ఎయిర్ క్రాఫ్ట్ సెక్యూరిటీ రూల్స్ 2023 (45-2, 62) కింద అందించబడిన అధికారాల ద్వారా డిజి బిసిఎఎస్ నిబంధనల మేరకు అయ్యప్ప భక్తులు ఇరుముడిని (కొబ్బరికాయను) మండలంమకరవిలుక్కు 20-01-2025 వరకు ఎక్రే భౌతిక తనిఖీల ద్వారా విమానంలోకి అనుమతించబడతాయని కేరళ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ కులిక్వేహువ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనతో అయ్యప్ప భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# 29న వాహనాలు వేలం



**అగ్నిధారన్యూస్ మంథని :** డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ కరీంనగర్ ఆదేశం మేరకు జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ అధికారి పెద్దపల్లి అధ్వర్యంలో తేదీ 29.10.2024 మంగళ వారం రోజున ఉదయం 11: 00 గంటలకు ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ మంథని నందు వివిధ ఎక్సైజ్ కేసులలో వాహనాల వేలం జరుగుతుంది ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనగలరని ఇతర వివరాల కోసం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ మంథని నందు సంప్రదించగలరని మంథని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ ఏ. రాకేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



## గుర్రాల రాంభూపాల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఉప్పరి వెంకటయ్య మరణించడం జరిగింది. స్థానిక బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకుడు గుర్రాల రాంభూపాల్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని ఆర్థిక సహాయం అందించారు. అలాగే పట్టణ%శీ% లోని 15వ వార్డ్ కౌన్సిలర్ శానవాజ్ ఖాన్ సోదరుడు, ఫెరోజ్ ఖాన్ తెల్లవారుజామున గుండెపోటు వలన మరణించడం జరిగింది. మృతదేహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన. మీసాల బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల%శీ% కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు రాగడ సానుభూతి తెలుపుతూ ఓదార్చి 3000/- రూపాయల అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### చారి ట్రబుల్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన నరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది. గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000(మూడువేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య, రామస్వామి, మల్లయ్య, స్వామి, నరసింహ, ఆంజనేయులు, చంద్రయ్య, జంగయ్య, ఆంజనేయులు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో లయన్ మెంబర్ నరినేని రంగారావు అల్లుడు అభినవ్ జన్మదిన సందర్భంగా రామగుండం లోని తబితా ఆశ్రమంలోని పిల్లలకు దీపావళి పండుగ సందర్భంగా 25 వేల విలువ గల నూతన వస్త్రాలను ( డ్రెస్సు లను ) అందించడం జరిగినది. మధ్యాహ్నం ఎన్టిపిసి సాయి సేవ సమితిలోని పిల్లలకు అన్నదానం కార్యక్రమం మరో లయన్ మెంబర్ అజీముద్దీన్ కూతురు రహమత్ జన్మదిన సందర్భంగా ఉదయం లక్ష్మీ నగర్ లోని లేబర్ అడ్డాలో 150 మంది నిరుపేదలకు అల్పాహారం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు నార్ల ప్రసాద్, సెక్రెటరీ మామిడిపల్లి శ్రీధర్, ట్రెజరర్ కోదాటి ప్రవీణ్, డిస్టిక్ జాయింట్ క్యాబినెట్రీ సెక్రెటరీ జయప్రకాష్, చౌడశేగంటి నరేష్, నర్నేని రంగారావు, అజీమ్,నల్లమసు మల్లికార్జున్, రమణారావు కట్కూరి ప్రవీణ్, కొల్లూరు విజేందర్, కొలిపాక సతీష్ రాజశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుందరం ఫౌండేషన్ ఆర్థిక సహాయం...



**అగ్నిధార న్యూస్ కామన్పుర్ :** స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతికి చెందిన గీత కార్మికుడు గర్రెపల్లి వెంకటేష్ గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు ఈత చెట్టు నుండి పడి తీవ్రంగా గాయాలయ్యి, రెండు రోజుల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేసిన సంగతి తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు తమ సభ్యులను ఆసుపత్రికి పంపి ఆర్థిక సాయం అందజేశారు. నేను వ్యాపార నిమిత్తం శ్రీలంకకు వెళ్లిన సందర్భంగా అందుబాటులో లేనని, నీ దగ్గరికి రాలేకపోయానని తెలియజేసారు. అయినా నేను అందుబాటులో వున్నా లేకున్నా తమ ఫౌండేషన్ ద్వారా ప్రతీ భాధితుడికి సాయం అందించాలనే లక్ష్యం తోనే మా సంస్థ పనిచేస్తుందని వెంకటస్వామి తెలిపారు. తర్వాత వెంకటస్వామి భాధితుడితో ఫోన్ లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెల్సుకుని అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు అలాగే సంఘటనపై వెంకటేష్ గౌడ్ కు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, కన్నూరి నగేష్, బోయిని తిరుపతి మరియు రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో చింతకాయల నరసింహ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,3000 రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందించడం జరిగింది. మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భగవాన్ రెడ్డి 2500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు, ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కాలేబాల మైసయ్య, నాయకులు భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, చింతకాయల నరసింహ,వడ్ల ఆచారి, దుడ్డు శ్రీశైలం, జాజాల నరేష్, జాజాల శేఖర్, కాలె మహేష్, తదితరులు పాల్గొన్నారు

## దుర్గం యల్లయ్యకు పరామర్శ



**అగ్నిధార న్యూస్,(వేమనపల్లి):** మంచిర్యాల జిల్లా వెమనపల్లి మండలం నీలవాయి గ్రామానికి చెందిన నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం యల్లయ్య తండ్రి బిక్కయ్య దశ దిన కర్మలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్, నేతకాని మాహార్ సంఘం సీనియర్ నాయకులు దుర్గం గోపాల్, దాగం మల్లేష్, రామాటెంకి వాసుదేవ్ లు శుక్రవారం హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మృతుడు భిక్కయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిక్కయ్య నేతకాని దళిత సమాజ బాగుకోసం పాటుపడే గొప్ప నాయకులను కన్నారని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎక్స్ ఎంపీపీ దుర్గం వెంకటస్వామి , మాజీ సర్పంచ్ లు, కొండగొర్ల బాపు, కావిరి రాజన్న, జాడి గోపాల్, దుర్గం కిరణ్, సమతా సైనిక దళ్ నాయకులు పాగే భూమయ్య, దుర్గం సోమయ్య, చీమల ఆనంద్, జిమ్మిది అశోక్, ఆత్రం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు



### - అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

**అగ్నిధారా న్యూస్,( రామగుండం):** మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి పొగడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ రామగుండం మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మీసేవ కేంద్రాలకు ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ ఆక్ట్ రికవరీ ఫైల్స్ సమీక్షించిన అదనపు కలెక్టర్ వాటిపై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనీఖీల్లో తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్:** గండీడ్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత ఉంటుందని ఆధ్యాత్మిక వక్త స్వామీజీ రగోతమాచార్యులు అన్నారు. శుక్రవారం గండీడ్ మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామంలో ధర్మ జాగరణ లో భాగంగా ఇంటింటికి వెళ్లి సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలు పటిష్టంగా ఉండాలంటే దైవ కార్యక్రమాల్లో పాల్గొని సత్సంగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గో సేవ చేసి వాటిని రక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని దేవాలయాల్లో వారానికి ఒకసారి భజన కీర్తనలతో పాటు ఆధ్యాత్మిక అంశాలపై సత్సంగం చేయాలని అలాగే సెల్ ఫోన్ లో వాడకం తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో ధర్మజాగరణ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పేరు పై ఒక మొక్క నాటుదాం




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలురుల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మై భారత్ మరియు నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ' తల్లి పేరుపై ఒక మొక్క నాటండి ' కార్యక్రమంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థులకు డైరీలు. పెన్నులు. క్యాప్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా యువతి. యువకులు మై భారత్ వాలంటరీ గా పేర్లు నమోదు చేసుకోవాలని వాటి ద్వారా యువతి.యువకులకు కెరీర్ పరంగా అవకాశాలు కల్పిస్తూ. అనుభవం. ఒకరితో ఒకరికి నెట్ వర్కింగ్. నైపుణ్యాలు అభివృద్ధి చేస్తూ వికసిత్ భారత్ ఏర్పాట్లు చేయడంలో తమ వంతు సహకరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్. విద్యార్థులు .నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారిస్తే ప్రాణాలు నిలబడతాయి

### రోడ్ ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

### : పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,

### రోడ్డు భద్రతపై కమీషనరేట్ స్థాయి సమావేశం

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజి) అధ్యక్షతన రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, రవాణా శాఖ, నేషనల్ హైవే రహదారికి సంబంధించిన అధికారులు మరియు ఇతర ఇతర డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులతో రోడ్ ప్రమాదాలు జరగకుండా తిసుకోవాల్సిన ముందస్తు చర్యలు, నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.సిపి మాట్లాడుతూ ... రామగుండము కమీషనరేట్ పరిది పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిదిలలో లలో రహదారులపై జరుగుతున్న రోడ్ ప్రమాదాలను నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో అధికారులు పటిష్టమైన ప్రణాళికలను రూపొందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఆదేశించారు. రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే 63,363, స్టేట్ హైవే 01,155,24,15, ఇతర రోడ్లపై పై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్ ,ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారుల తో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబందించిన కారణాలు గుర్తించాలి, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలి, రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్ ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జిబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు, తమ వాహనం ఎంత వేగంతో వెళ్తున్నది వాహన చోదకున్ని అలెర్ట్ చేసేలా రోడ్లపై వేగాన్ని సూచించే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల సర్వీస్ రోడ్డు వేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిపి సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ ., అదనపు కలెక్టర్లు అరుణశ్రీ అదనపు.కలెక్టర్, శ్యామ్‌లాల్ జెసి, అషినల్ డిసిపి అడ్మిన్ రాజు , జిల్లా రవాణా అధికారి రంగారావు, ఎంవీఐ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సిసిఎస్ఏ ఎసిపి వెంకట స్వామి, ఏఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ రావు, డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్ , పంచాయత్రాజ్ ఈఈ. గిరీష్‌బాబు, ఆర్ అండ్ బి డీఈ లింగరాజు, టెక్నికల్ ఆఫీసర్ బాలకృష్ణ, హెచ్ కె ఆర్ మేనేజర్ రామకృష్ణ, మున్సిపల్ కమీషనర్ పి పి ఐ- వెంకటేష్ , డిప్యూటీ మున్సిపల్ కమిషనర్- రామగుండం-రాజు, ఆర్టీసీ డిపో మేనేజర్-జీడీకే మంచిర్యాల జిల్లాకు సంబందించిన ఆర్ అండ్ బి డి ఈ మున్సిపల్ మసూద్, ఎంవీఐ రంజిత్ రెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ జనార్దన్ డాక్టర్ కృపా బాయి ప్రోగ్రామింగ్ అధికారి ఎంహెచ్ఎన్, తదితర ఆయా సంస్థల, సంబంధిత అధికారులు పి రవి కిరణ్, ఆర్ అండ్ బి ఎ ఈ మంచిర్యాల సబ్ డివిజన్, బి భరత్ చెన్నూరు సబ్ డివిజన్ ఆర్ అండ్ బి ఏ ఈ ఈ ,పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, మంచిర్యాల ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ హరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను అవమానిస్తే ఉపేక్షించేది లేదు

- పదేండ్లు స్వేచ్ఛగా మహనీయులను పూజించుకున్నం
- విగ్రహాలు అవిష్కరిస్తమంటే ఆంక్షలు పెడుతుండ్లు
- అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందితేనే రాజ్యాంగం అమలైనట్లు
- మహనీయుల ఆశయాలను కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**అగ్నిధార న్యూస్ మంథని :** అట్టడుగు వర్గాల నుంచి ఎమ్మెల్యే అయితే ఐదేండ్లు అవమానించారని, తమను అవమానించినా ఇబ్బందులకు గురిచేసినా పట్టించుకోమని కానీ మహనీయులను అవమానిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. శుక్రవారం మల్హర్ మండలం కొయ్యూర్ ప్రధాన కూడలిలో భుపాలపల్లి జిల్లా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో విగ్రహా దాత పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఏర్పాట చేసిన కొమురం భీం విగ్రహాన్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అనేక ఏండ్ల క్రితమే మహనీయులు మన కోసం అనేక పోరాటాలు,త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మహనీయుల చరిత్ర తెలుసుకోకపోవడం మూలంగానే మన హక్కులు సాదించుకోలేకపోతున్నామన్నారు. పదేళ్ల క్రితమే మంథని నియోజకవర్గంలో కొమురంభీం విగ్రహాన్ని అవమానించి పోలీస్‌స్టేషన్‌లో పెట్టారని, అదే నియోజకవర్గంలో ఈనాడు ఘనంగా విగ్రహ ఆవిష్కర చేసుకుంటున్నామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ల పాటు మహనీయులను స్వేచ్ఛగా పూజించుకున్నామని, ఈనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు ఆంక్షలు పెడుతున్నారని ఆయన అన్నారు. తాము తమ కుటుంబసభ్యుల విగ్రహాలు పెట్టడం లేదని, అట్టడుగు వర్గాల కోసం త్యాగాలు చేసిన మహనీయుల విగ్రహాలు మాత్రమే పెడుతున్నామని, అలాంటి మహనీయుల విగ్రహాల ఆవిష్క రణలకు అనేక అడ్డంకులు చెప్పడం విడ్డూరంగా ఉంద న్నారు. తాను మహనీయుల చరిత్రను చాటి చెప్పాలనే సంకల్పంతో మహనీయుల జన్మస్థలాలు, పుణ్యస్థలాల సందర్శనకు శ్రీకారం చుట్టానని, ఈ క్రమంలో మొట్టమొదటగా కొమురంభీం ఆసిఫాబాద్ వెళ్లగా అక్కడ కోవ లక్ష్మక్క జోడేఘాట్‌కు తీసుకెళ్లి కొమురంభీంను దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత మన దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎన్నో హక్కులు కల్పించాడని, ఆ హక్కులను కాలరాసినోళ్లే ఈనాడు ఆగం ఆగం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు పంట పండించి చేతికందే సమయంలో బ్రిటిష్ వాళ్లు వచ్చి పంటను తీసుకు పోతుంటే ఎదురెళ్ళిపోరాటం చేసిన గొప్ప మహనీయుడు కొమురం భీం అని ఆయన వివరించారు. ఇలా ఎంతో మంది అట్టగుడు అణగారిన వర్గాల కోసం పోరాటాలు చేశారని, నాటి నుంచి నేటి తెలంగాణ సాధించుకునే ఉద్యమం వరకు మహనీయుల స్ఫూర్తి ఉందన్నారు. మంథని ఎమ్మెల్యేగా తాను పోటీ చేసి ఓడిపోతే తనపని అయిపోయిందని, తాను ఇక ఇక్కడి నుంచి పారిపోతానని ప్రచారం చేశారని, కానీ మహనీయులు ఉన్నన్ని రోజులు పుట్ట మధు ఉంటాడని ఆయన స్పష్టం చేశారు.

ఆనాడు అంబేద్కర్‌ను అవమానించినోళ్లు ఈనాడు



రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరుగుతున్నారని, అదే విధంగా మంథనిలో సైతం రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరిగే వరకు పోరాటం ఆగదని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న చైతన్యం మన ప్రాంతాల్లో లేదని, కేవలం అక్కడ ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేలు ఉండటమేనని ఆయన అన్నారు. ఏ అవకాశం వచ్చినా గిరిజనుల్లోని తెగలను గొప్పగా అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. పోలీసులు సైతం తమపై ఒత్తిడిలు, ఆంక్షలు పెట్టవద్దని, మాజీ ఎంపీటీసీ స్వర్గీయ మేకల లింగయ్య విగ్రహం ఏర్పాటు చేస్తామంటే అడ్డు చెప్తున్నారని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ కోసం పనిచేసిన మేకల లింగయ్య విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ , ఎస్టీ , బీసీలు అభివృద్ధి చెందితేనే నిజమైన రాజ్యాంగం అమలు అయినట్లు అని, 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నామని, ఇంకా అణగారిన వర్గాలు మాత్రం అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, చరిత్ర తెలుసుకుంటేనే అభివృద్ధి చెందుతామని, ఇందుకోసం తాము పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు.

# తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి తెలిపిన మహనీయుడు దాశరధి

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి తెలిపిన ఆదర్శప్రాయుడు మహాకవి దాశరథి అని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాష చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి దాశరాథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక " సంచికను"కళాశాల ఉప ప్రిన్సిపాల్ ఉమా, ఇతర కవుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోను ఎంతో మంది కవులను స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు మహాకవి దాశరథి అని అన్నారు. దాశరథి లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు నేటి తరానికి కాకుండా భావితరాలకు ఆదర్శప్రాయుడని ఆయన జీవితం దేశానికే ఆదర్శ ప్రాయమన్నారు. తెలంగాణ జాతిని జాగృతం చేసిన ప్రజాకవి దాశరథిని ఆయన కొనియాడారు. జీవితాన్ని ఆయన ను ఆదర్శంగా తీసుకొని కవులు, కళాకారులు, విద్యార్థులు, పాదదర్శకంగా మరింత సేవలందించాలని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. . జాతీయ స్వతంత్ర పోరాట సమయంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ప్రజలను తమ రచనల ద్వారా చైతన్యపరిచి తెలంగాణ ప్రాంతా విముక్తికి ఊపిరి పోసిన మహనీయుడని అన్నారు. ఆ సందర్భంలో పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. పండిత కుటుంబంలో పుట్టిన దాశరథి సంస్కృతాంధ్ర, ఆంగ్లం ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యాన్ని కలిగి అద్భుతమైన రచనలు చేశారని చెప్పారు. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం మహాంద్రయం అ మృతాభిషేకం ఆయనను మహా కవిగా నిలబెట్టాయనీ, పద్యం, వచనం, గేయం, నాటకం, కథ అనువాదం, మున్నగు ప్రక్రియ లలో ఆయన తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించారనీ



అన్నారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అవార్డులతో పాటు "కళాప్రపూర్ణ" గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందుకున్నారన్నారు. వందలాది సినిమా పాటలకు ప్రాణం పోసిన దాశరథి "ఆచల్లని సముద్ర గర్భం" అనే ప్రబోధాత్మకగీతం ఎంతోమందిని ఆలోచింపజేసి ధ్రువతారల నిలిచిందని ఎస్పీ అన్నారు. దాశరథి జీవితం సాహిత్యం గురించి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి దాశరథి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు. గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది పిట్ట మనసులో ఏముంది అని మంచి మనసులు రాసిన పాటను విద్యార్థులకు పూలరంగు పూలరంగు దాని గురించి నీవు రావు నిదుర రాదు నాచిపోయే ఈ రేయి అంటూ దాశరథి కృష్ణమాచార్యులు చేసిన సాహిత్య సేవను కొనియాడారు. %చీజజ% -విద్యార్థులను గురించి ఉద్దేశిస్తూ స్వాగతం పలికిన విధానానికి వారిని అభినందించారు. చెడు అలవాట్లకి బానిసలు కాకుండా మద్యపానము ధూమపానం లాంటి అలవాట్లు చేసుకోకుండా చక్కగా కళాశాలకు వస్తూ చక్కగా చదువుకోవాలని వారు సూచించారు. వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి. బడేసాబ్, సాహిత్య వేత్తలు డా. నాళేశ్వరం శంకరం, డా. పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్‌రెడ్డి,అర్థ చంద్రప్రకాశ్‌రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీదేవి,డా. రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జుమల్లయ్య,యం. రంజిత్‌కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తా

**జగిత్యాల :** ఆధిపత్యం కోసం కాదు అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు.. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం నుండి తరలి పోయిన సోషల్ వెల్ఫేర్ మహిళ డిగ్రీ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జగిత్యాలకు తీసుకువచ్చి 240 సీట్లు సాధించిన పట్ల విద్యార్థులు, కళాశాల లెక్చరర్లు,సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని సత్కరించి జగిత్యాల జిల్లా దళిత సంఘాల సభ్యులు,కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత రహిత సమాజం కావాలంటే విద్య తోనే సాధ్యం అన్నారు. విద్యార్థినిలు గొప్ప లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు,గురువుల కళలను సాకారం చేయాలన్నారు. జగిత్యాల ప్రాంత విద్యార్థులు విద్య అందుబాటులో ఉండడానికే సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలను ఇక్కడికి తీసుకురావడం జరిగిందని, దానిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. వృత్తి రీత్యా వైద్యునిగా ఉండి సేవ చేసిన, రాజకీయాల ద్వారా వివిధ వర్గాలకు విస్తృత సేవా చేయటానికి వచ్చానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రితో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కోసమే అని ఆధిపత్యం కోసం కాదు అన్నారు. కొంత మంది విద్యార్థినులు సోషల్ వెల్ ఫేర్ నుండి ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళడం అభినంద




నీయం...సెల్ ఫోన్ లను జ్ఞానం సంపాదనకు మాత్రమే వాడాలని అన్నారు..కళాశాల ను జగిత్యాల కు మళ్ళీ బదిలీ చేసిన ముఖ్యమంత్రికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు అన్నారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో ఆడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ లు పద్మవతి పవన్,కూతురు రాజేష్, ప్రిన్సిపల్ శ్రీలత,కో ఆప్షన్ శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్, ధుమాల రాజ్ కుమార్,బోనగిరి నారాయణ,చెట్పల్లి సుధాకర్, శరత్ రావు,గట్టు రాజు,సుమన్ రావు, భిక్షపతి, ప్రవీణ్ రావు,నక్క గంగాధర్,సంగెం శ్రీనివాస్,పవన్, సంకే మహేష్, క్రాంతి,సునీల్,సురేందర్, గంగాధర్, రవి, గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## మూసి ప్రక్షాళనకు మద్దతుగా
## 26 న పిల్లాయిపల్లి అవగాహన యాత్ర

**అధిక సంఖ్యలో రైతులు, కులవృత్తిదారులు పాల్గొనాలి**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు**



**హైదరాబాద్ :** మూసి ప్రక్షాళనకు మద్దతుగా ఈ నెల 26 న పిల్లాయిపల్లి అవగాహన యాత్ర నిర్వహించబడుతుందని,అధిక సంఖ్యలో రైతులు, కులవృత్తిదారులు పాల్గొని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న మూసీ పునరుజ్జీవానికి మద్దతు తెలుపుతూ శనివారం ఉదయం 10:00 గంటలకు ప్రజా అవగాహన చేస్తూ ప్రజా చైతన్య యాత్ర పిలాయిపల్లి చౌరస్తా నుండి పాదయాత్రగా బయలుదేరి పిలాయిపల్లి - మక్త అనంతారం గ్రామాల మధ్య మూసీ బ్రిడ్జి పై మూసీ పరివాహాక ప్రాంత ప్రజలు, రైతులు, కుల వృత్తుల వారితో స్థానిక శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారితో కలిసి పునరుజీవ అవగాహన యాత్రలో పాల్గొంటారని తెలిపారు. అదేవిదంగా 27-10-2024 ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని అడ్డగూడూరు మండలం మానాయకుంట గ్రామంలోఉదయం 11:00 గంటలకు నిర్వహించే నియోజకవర్గ స్థాయి మూసి రైతుల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా మంత్రులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు హాజరవుతారు. కావున ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, రైతులు, కుల వృత్తుల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.

## రైలు నిలయం ముందు డీవైఎఫ్ఐ నిరసన

**సికింద్రాబాద్ :** రైల్వేలో ఖాళీలను విశ్రాంత ఉద్యోగులతో భర్తీ చేయాలని రైల్వే బోర్డు, కేంద్రప్రభుత్వ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నేడు రైల్ నిలయం ముందు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రైల్వేలలో కాళీగా ఉన్న ఉద్యోగాల్లో 65ఏళ్ల లోపు రిటైర్డ్ ఉద్యోగులతో తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయాలని రైల్వే బోర్డు ప్రకటన విడుదల చేసిందని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని కోరుతూ దేశవ్యాప్తంగా డీవైఎఫ్ఐ నేడు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో రైల్వే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దానికి కారణం అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉండడమేనని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా ఖాళీగా ఉన్న 3లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## భక్తితో "అమ్మను" కొలిస్తే కష్టాలు దూరం

**లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప**

**జగిత్యాల :** ఎవరైతే భక్తితో లలితామాతఅమ్మవారిని కొలుస్తారో వారికి కష్టాలు దూరమవడమే కాకుండా అంతా మంచే జరుగుతుందని 108 శ్రీ చక్ర సహిత లలితామాతఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితమత ఆలయంలో చెల్లం స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం సుహాసినులు శ్రీచక్రాలకు కుంకుమ పూజ, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి, లలితా సహస్రనామ పారాయణం గావించారు. అనంతరం అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ ప్రతి రోజు ఆలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకుని నియమ నిష్ఠలు పాటి0చి వారి వారి కార్యాల్లో నిమగ్నమైతే ఆ కుటుంబాన్నీ దేవుడు చల్లగా చూడడమే కాకుండా భాధలనుండి రక్షిస్తాడాని చెప్పారు. శ్రీచక్రాలకు కేవలం సుహసీనులే కుంకుమ పూజ చేయడం మహిళలు అదృష్టంగా భావించాలన్నారు. దైవనామస్మరణ,ఆలయ దర్శనం చేయడం వల్ల మనిషికి తెలియని శక్తి వస్తుందని దాంతో ఉత్సాహంగా జీవితాన్ని గడుపవచ్చని ఆలయ ఫౌండరీ చైర్మన్ చెల్లం స్వరూప వివరించారు. భక్తుల లలితమాత పారాయనంతో అలయంతో పాటు చుట్టుపక్కల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాంపట్టి రవీందర్, మహేందర్, వుటూరి కల్యాణి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున బీర్పూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. 10 వ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మండల విద్యాధికారి, ఎమ్మార్వో, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మూసీ దుస్థితికి ప్రధాన కారణం కాంగ్రెస్.. బీఆర్ఎస్ పార్టీలే..?

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**హైదరాబాద్ :** లండన్ సీయోల్ కాదు మూసీ బాధితుల వద్దకు వెళ్లే దమ్ముందా? మూసీ పునరుజ్జీవం అతి పెద్ద స్కామని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సబర్మతి, నమామి గంగ తో మూసీకి పోలికా? సబర్మతి, నమామి ఖర్చు కు, మూసి అంచనాకు పోలిక ఎక్కడ? మీ అల్లుడి వాద్రా కోసం మూసీ దోపిడీకి ప్లాన్ చేస్తారా? కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీస్తాం. మూసీ బాధితులకు మేం అండగా ఉంటామని అన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ నేతలను నిలదీస్తామని అన్నారు. ఇక్కడికి వచ్చిన జనాలని చూస్తుంటే మూసీ ప్రాజెక్టు ప్రారంభం కాదని అన్పిస్తోంది. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మేమంతా మీకు అండగా ఉంటాం. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో పుట్టి 287 కి.మీలు ప్రవహిస్తున్న మూసీ, డ్రైనేజీ నీటితో దాదాపు 12వేల పరిశ్రమల నుండి వెలువడే రసాయనాలతో విషంగా మారిన మూసీ. పాదయాత్రలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో విషం చిమ్ముతూ ఎగిసిపడుతున్న మూసీని, జనం బాధలను కళ్లారా చూసిన. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్సే కారణం, మూసీ ప్రక్షాళన ఓ జోక్ 1997లో ప్రక్షాళన పేరుతో డ్రామాలు. కర్మన్ ఘాట్ లో నందనవనం 2005లో సేవ్ మూసీ క్యాంపెయిన్ పేరుతో హంగామా. నేషనల్ రివర్ కన్జర్వేషన్ ప్లాన్ జైకా, జపాన్ నిధుల ఖర్చు. 2014 వరకు సమైక్య పాలనలో దోపిడి కొనసాగిందని అన్నారు. మూసీ పునరుజ్జీవం కోసం కాదు, దేశంలో సచ్చిపోయిన కాంగ్రెస్ పార్టీకి తిరిగి పునరుజ్జీవింప చేసేందుకే తెలంగాణ సొమ్మును ఖర్చు చేయాలని చూస్తున్నరు.



# గ్లామర్ పాత్రలు ఎందుకు చేయనంటే..

సాయిపల్లవి తాజాగా ఆమె నటించిన 'అమరన్' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో గ్లామర్ పాత్రలపై తనకు ఎందుకు ఆసక్తి లేదో చెప్పారు. 'నేను సినిమాలలోకి రాకముందు ఎడ్యుకేషన్ నిమిత్తం జార్జియా వెళ్లాను. అక్కడ ఎంతో ఫేమస్ అయిన టాంగో డ్యాన్స్ నేర్చుకున్నా. ఆ డ్యాన్స్ చేయడానికి ప్రత్యేకంగా ఒక కాస్ట్యూమ్ ఉంటుంది. ఆ కాస్ట్యూమ్‌లో సౌకర్యంగా ఫీలయ్యాకే ఆ డ్యాన్స్‌లో శిక్షణ పొందాను. ఒక స్టేజ్ మీద ఆ డ్యాన్స్ కూడా చేశాను. ఆ తర్వాత కొంతకాలానికి ప్రేమమ్ సినిమాలో అవకాశం వచ్చింది. ఆ సినిమా టైమ్‌లో నా టాంగో డ్యాన్స్ వీడియోను కొందరు నెటిజన్లు షేర్ చేసి చాలా నెగిటివ్‌గా కామెంట్స్ చేశారు. ఆ కామెంట్స్ నన్ను ఎంతగానో బాధపెట్టాయి. ఆ రోజు ఇకపై సినిమాల్లో శరీరం కనిపించేలా దుస్తులు వేయకూడదని నిర్ణయించుకున్నాను. అదే ఇప్పుడు ఒక నియమంలా మారిపోయింది' అన్నారు.



## 'వార్ 2' సెట్స్ నుంచి ఎన్టీఆర్ లుక్ లీక్

దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ (%చీ=%) వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే లైన్‌లో దేవర పార్ట్ 2 ఉండగా.. దీనితో పాటు ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ ఉంది. అయితే తారక్ వార్ 2 సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో తారక్ నెగటివ్ రోల్‌లో కనిపిస్తారని సమాచారం. అయాన్ ముఖర్జీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతుండగా.. రీసెంట్ గా ఎన్టీఆర్ కూడా ఈ సినిమా షూటింగ్ లో పాల్గొన్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ ముంబైలోనే ఉన్నాడు. అయితే తారక్ వార్ 2 షూటింగ్‌లో ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీషర్ట్, డెనిమ్ జాకెట్, కార్గో ప్యాంటుతో ఉన్న తారక్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## సంక్రాంతి సస్పెన్స్ సులభంగా తేలదు

2025 సంక్రాంతికి ఏ సినిమాలు పక్కాగా వస్తాయనే విషయంలో ఇప్పటికీ క్లారిటీ లేక బయ్యర్లు, సినీ ప్రియులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. 'గేమ్ ఛేంజర్' జనవరి 10 పక్కాగా రిలీజవుతుంది.అందులో ఎలాంటి అనుమానం లేదు. 'బాలయ్య 109' ఓ రెండు రోజుల తర్వాత జనవరి 12 లాక్ చేసుకునే ఛాన్స్ ఉంది. నిర్మాత నాగవంశీ చూచాయగా ఈ విషయాన్నే చెబుతున్నారు. ఈ రెండు తప్ప ఎవరూ నొక్కి వక్కాణించి తమదీ వస్తుందని చెప్పడం లేదు. గేమ్ నిర్మిస్తున్న దిల్ రాజు నిర్మాణంలోనే రూపొందుతున్న 'వెంకటేష్ – అనిల్ రావిపూడి' చిత్రం బరిలో తప్పుకుందనే ప్రచారం ప్రస్తుతానికి గాసిప్పే. నిజంగా రేస్ నుంచి బయటికి వెళ్లిందా లేదానేది ఇప్పట్లో చెప్పరు. సందీప్ కిషన్ 'మజాకా'ను పండగ బరి కోసమే రెడీ చేస్తున్నారు. ఎంత పోటీ ఉన్నా సరే ఫుల్ ఎంటర్ టైన్మెంట్ ఉన్న తమ మూవీ మాస్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తుందనే నమ్మకం దర్శకుడు త్రినాథరావు నక్కినలో కనిపిస్తోంది. అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వచ్చేది లేనిది హీరో మరో సినిమా విదాముయార్చి మీద ఆధారపడి ఉండటంతో మైత్రి డేట్ ని ఖరారు చేసుకోలేదు. తాజాగా 'శర్వానంద్ – రామ్ అబ్బరాజు' కాంబోలో తెరకెక్కుతున్న ఎంటర్ టైనర్ సైతం జనవరినే టార్గెట్ చేసుకుందనే వార్త ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కథ ఇక్కడితో అయిపోలేదు.



## మెప్పించే గ్యాంగ్‌స్టర్




మెప్పించే గ్యాంగ్‌స్టర్‌చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'గ్యాంగ్‌స్టర్'. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ఆకాష్ పూరి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ట్రైలర్, ఇతర కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ మూవీకి కనెక్ట్ అవుతారు. టెక్నికల్‌గా క్వాలిటీగా మూవీ చేశారు. ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత దర్శకత్వం..ఇవన్నీ ఒక్కరే చేయడం ఈజీ కాదు. చంద్రశేఖర్ రాథోడ్ అమేజింగ్ వర్క్ చేశారు. సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'సినిమా మీద ప్యాషన్‌తో ఈ సినిమాను రూపొందించాను. సినిమా తెరకెక్కించడం, హీరోగా నటించడం నా కల. ఈ చిత్రంతో ఆ డ్రీమ్ నిజమైంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మంచి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించాను. మా మూవీ థియేటర్స్‌లోకి వస్తోంది. మీరంతా సినిమా చూసి ఎలా ఉందో మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నా' అని హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ చెప్పారు.



## చిరంజీవికి అక్కినేని నాగార్జున ఆహ్వానం

మెగాస్టార్ చిరంజీవి అక్కినేని జాతీయ అవార్డుకు ఎంపికయ్యారని తెలిసిందే. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగనుంది. ANR National Award% 2024 కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవికి ఆహ్వానం అందించాడు అక్కినేని నాగార్జున. చిరంజీవిని కలిసి అవార్డ్ సెర్మనీకి రావాల్సిందిగా ఆహ్వానపత్రికను అందించాడు నాగార్జున. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్కే సినీ ప్లెక్స్‌లో ఏఎన్నార్ శత జయంతి వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి నాగార్జునతో పాటు కుటుంబ సభ్యులు, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. రెండేళ్లకోసారి ఏఎన్నార్ అవార్డులు ఇస్తున్నామని.. ఈ సారి చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com